


WWW.GAYATHRINEWS.COM

APTEL/26/A3646

# గాయత్రి న్యూస్

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ బుధవారం 03-06-2026 సంపుటి : 1 సంచిక :10 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 8 వెల రు : 2/-

## కొలీజియం సిఫార్సుకు రాష్ట్రపతి ఆమోదర్




సుప్రీంకోర్టుకు న్యాయమూర్తులుగా కొత్తగా ఐదుగురిని నియమించాలని సర్వోన్నత న్యాయస్థాన కొలీజియం ఇటీవల చేసిన సిఫార్సుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోద ముద్ర వేశారు. కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ విడివిడిగా వీరి నియామకాల ఉత్తర్వుల్ని జారీ చేసింది. వీరితో కలిపి సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 37కి చేరుతుంది. పంజాబ్ హరియాణా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శీల్‌నాగు, బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శ్రీచంద్రశేఖర్, మధ్యప్రదేశ్ హైకోర్టు

## ఎబోలా కలవరం.. కేంద్రం కీలక అడ్వైజరీ




కాంగో, ఉగాండా వంటి ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వేగంగా వ్యాపిస్తోంది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం కీలక అడ్వైజరీ జారీ చేసింది. ఎబోలా ప్రభావిత దేశాల్లో ప్రయాణించినా.. లేదా ఆ దేశాల మీదుగా వచ్చిన ప్రయాణికులు స్వీయ నిర్బంధంలోకి వెళ్లాలని సూచించింది. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ ఈమేరకు మంగళవారం ఓ ప్రకటన చేసింది. భారత్‌లో ఇప్పటివరకు ఎబోలా కేసులు ఏవీ నిర్ధరణ కాలేదని స్పష్టంచేసింది. ఎవరైనా గత 21 రోజుల్లో ఎబోలా ప్రభావిత దేశం నుంచి వచ్చినా, లేదా ఆ దేశం మీదుగా ప్రయాణించినా.. జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పి, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనిపిస్తే స్వీయ నిర్బంధంలోకి వెళ్లాలని సూచించింది. వెంటనే ఆరోగ్య అధికారులకు సమాచారం అందించాలని తెలిపింది. ముందస్తు సమాచారంతో.. మీ ప్రాణాలను కాపాడటంతో పాటు వ్యాధి వ్యాప్తిని కూడా నిరోధించవచ్చని వెల్లడించింది.

## ప్రపంచపటంలో 'ఏపీ' నిలిచింది!

- సమర్థ నాయకత్వం, వేగం ఇందుకు కారణం డేటా సెంటర్లపై యువతలో భయాన్ని పోగొట్టాలి ముంబయిలో బ్యాంక్ ఆఫ్ అమెరికా సదస్సులో మంత్రి లోకేశ్

ముంబయిలో నిర్వహించిన ఇండియా కాన్ఫరెన్స్-2026లో మాట్లాడుతున్న మంత్రి లోకేశ్




## 'సర్' ప్రక్రియలో ప్రజల్ని భాగస్వాములను చేయండి: సీఎస్

- ఓటరు జాబితా ప్రక్రియలో ప్రజలను భాగస్వాములను చేయాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కలెక్టర్లను ఆదేశించారు. 'సర్' ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.



# 'సైకిల్' పవర్ చాటేందుకు.. సైకిల్‌పైనే వెళ్లండి: చంద్రబాబు

"రాష్ట్రంలో 2002 తర్వాత ఓటర్ల జాబితా సవరణ జరుగుతోంది. మన ఓట్లు తీసేసి.. వాళ్ల ఓట్లు పెట్టేలా కుట్రలకు గొడ్డలి పార్టీ వెనుకాడదు. 'సర్' సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. మాకేం సంబంధం లేదన్నట్లుగా ఎంపీలు ఉంటే సరికాదు. జులై 14 లోపు ఓట్లు ఉండేలా చూసుకోకపోతే ఇబ్బందులు ఎదురవుతాయి. పార్టీ ఉంటేనే ప్రభుత్వం వస్తుందనే బాధ్యతతో ప్రతి ఒక్కరూ పని చేయాలి. పవర్ ఆఫ్ సైకిల్ చాటేందుకు నెలలో కొన్ని రోజులు సైకిల్‌పై వెళ్లా.



ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెదేపా ఎమ్మెల్యేలకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. జనసేన, భాజపాతో కలిసి సమన్వయం చేసుకొని 'సర్'ని పర్యవేక్షించాలన్నారు. తెదేపా ప్రధాన పార్టీగా ఉన్నందున పూర్తి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. 'సర్'పై తెదేపా ఎమ్మెల్యేలకు చంద్రబాబు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ తరగతులకు హాజరుకాని నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సైకిల్ పవర్ చూపించేందుకు ప్రతి ఒక్కరూ ఎలక్ట్రిక్ సైకిల్ వాడండి..

## ఏలూరులో అగ్ని ప్రమాదం.. ఇద్దరు మహిళలు సజీవదహనం



ఏలూరు జిల్లా వేలేరుపాడులో అగ్ని ప్రమాదం జరిగింది. నిద్రిస్తున్న సమయంలో ఇంటికి మంటలు అంటుకోవడంతో ఇద్దరు మహిళలు సజీవదహనమయ్యారు. వలగాని సావిత్రి (60), పూలమ్మ (65) నిద్రలోనే ప్రాణాలు విడిచారు. తెలంగాణలోని సూర్యాపేట నుంచి పూలమ్మ తన చెల్లిని చూసేందుకు ఏలూరు వచ్చినట్లు తెలుస్తోంది. మంటల ధాటికి ఇల్లూ పూర్తిగా దగ్ధమైంది. ఆ మంటలు వ్యాపించి పొరుగున ఉన్న మరో ఇల్లు కూడా కాలిబూడిదైంది.

## పొగాకు బోర్డును ముట్టడించిన రైతులు




- కొనుగోళ్లు పెంచాలని డిమాండ్
- పొగాకు బోర్డు ఈడీ విశ్వశ్రీకి వినతిపత్రం అందిస్తున్న వడ్డే శోభనాద్రీశ్వరరావు. పక్కన బోర్డు ఛైర్మన్ యశ్వంత్‌కుమార్, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయ్య తదితరులు

## త్వరలో యోగా ప్రచార పరిషత్




- 7 నుంచి యోగాంధ్ర-2026 ప్రత్యేక కార్యక్రమాలు
  వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్
- "యోగాంధ్ర-2026' పేరుతో ఈ నెల 7 నుంచి 20 వరకు రెండు వారాల పాటు ప్రత్యేక యోగా కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నాం. యోగాపై రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయిలో ప్రజలకు పోటీలు ఏర్పాటు చేస్తున్నాం. వ్యక్తిగత విభాగంలో ఆసనాల ప్రదర్శన, ప్రాణాయామం,

రాష్ట్రంలో యోగాను ఒక రోజు వేడుకగా కాకుండా ప్రతి ఇంట్లో నిత్య సాధనంగా మార్చేందుకు త్వరలో 'ఏపీ యోగా ప్రచార పరిషత్'ను ప్రారంభిస్తున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనకు సీఎం ఆమోదం లభించిందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో మూడు ప్రాంతీయ కార్యాలయాలు ఏర్పాటవుతాయన్నారు. సచివాలయంలో సోమవారం వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి సౌరభ్ గౌర్, కమిషనర్ వీరపాండియన్, యోగా, ప్రకృతి వైద్య ప్రభుత్వ సలహాదారు మంతెన సత్యనారాయణరాజుతో కలిసి మంత్రి విలేకరులతో మాట్లాడారు.

## జనసేన ఊపిరిలూదుకొన్నది తెలంగాణ గడ్డపైనే: పవన్

తెలంగాణ ప్రజలకు ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జనసేన ఊపిరిలూదుకొన్నది తెలంగాణ గడ్డపైనేనని పేర్కొన్నారు.



- ఈ నేల నుంచే వారసత్వంగా పోరాట పటిమను పుణికి పుచ్చుకున్నదని చెప్పారు.
- తెలంగాణ సమున్నతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. "అణగారిన వర్గాల సంక్షేమం,యువత ఆకాంక్షలు, వ్యక్తి స్వేచ్ఛకు విఘాతం కలిగితే గళం వినిపించే తెగువ తెలంగాణలో ఉంది.

## వెలిగొండ ప్రాజెక్టు సొరంగంలోంచి.. టీబీఎం తొలగింపు చర్యలు ప్రారంభం




రెండో సొరంగంలో 11.8 కిలోమీటర్ల వద్ద ఉన్న టీబీఎంను బయటకు తెచ్చే పనిని ప్రత్యేక నిపుణులకు అప్పగించారు. 175 మీటర్ల పొడవు వెయ్యి టన్నుల బరువు ఉండే ఈ యంత్రానికి ఉండే విడి భాగాలను తొలిచే పని చేపట్టారు. దాని వెనుకవైపు నుంచి ఒక్కో భాగాన్ని వెల్డింగ్‌తో తొలగిస్తున్నారు.

## సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం



హైదరాబాద్: సంక్షేమం, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఏ రాష్ట్రంలోనూ లేని సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. రాచరికాన్ని, పెత్తనాన్ని తెలంగాణ సమాజం సహించదని చెప్పారు. సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ఆయన ప్రసంగించారు. తెలంగాణ ప్రజలందరికీ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# సంపాదకీయం

## వలసలకు మతం ఎక్కడిది?

ప్రపంచంలోని ఎన్నో దేశాల్లో ఇప్పుడు ఒక నినాదం ఎక్కువగా వినిపిస్తోంది. ప్రధానపార్టీల్లో కొన్ని ఆ నినాదం చుట్టూనే రాజకీయాలను నడుపుతున్నాయి. ప్రజల్లో ఉద్వేగాలనూ శత్రుత్వ భావనలనూ రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చిన జనాకర్షక నాయకులందరూ ఆ నినాదమంత్రాన్నే జపించారు. అధికార పీఠాన్ని అందుకోటానికి తహతహలాడుతున్న నేతలూ అదే అస్త్రాన్ని ఉపయోగిస్తున్నారు. అక్రమ వలసదారులను దేశం నుంచి తరిమికొడతామన్నదే ఆ నినాదం. వ్యక్తీకరణలో ఎన్ని తేడాలైనా ఉండొచ్చు.. కానీ సారాంశంలో మాత్రం వలసదారుల లక్ష్యంగానే రాజకీయ ప్రచారం ఊపందుకుంటోంది. దీనికి ఏ ప్రజాస్వామ్యదేశమూ మినహాయింపు కాదు. అన్ని ప్రజాస్వామ్యదేశాలకూ బయట నుంచి వచ్చే వలసల సమస్య తీవ్రమవుతూ ఉంది. దీన్ని కాదనలేం. ఉద్యోగాలు, ఉపాధికోసం వచ్చే సక్రమ వలసలను బాగా తగ్గించాలనే డిమాండు ఒకవైపు ఉంటే అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపాలనే లక్ష్యం కొన్నిచోట్ల విపరీత పోకడలు పోతోంది. అమానవీయంగా తయారవుతోంది. ఇటీవల జరిగిన బెంగాల్, అసాం అసెంబ్లీ ఎన్నికల్లో అక్రమ వలసల సమస్యే బీజేపీకీ ప్రధాన ప్రచార ఆయుధంగా మారింది. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వస్తోన్న ముస్లింలతో బెంగాల్, అసాంల్లో జనాభా ముఖచిత్రం మారిపోతోందన్న ప్రచారానికే అది పరిమితం అవ్వలేదు. దేశంలోని ఇతర ప్రాంతాల్లోకీ అక్రమ వలసదారులు చొచ్చుకుపోతున్నారనీ అనేకచోట్ల స్థానికుల ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తున్నారనీ ఆరోపించింది. ఇతర ఈశాన్య రాష్ట్రాల్లో కూడా ఈ సమస్య ఉత్పన్నమవుతోందనీ సాక్షాత్తూ కేంద్ర హోంశాఖామంత్రి అమిత్ షా ప్రకటించారు. ఈ సమస్యకు పరిష్కారం కనుక్కోటానికి మే 26న ఒక ఉన్నత స్థాయి కమిటీని (హైలెవల్ కమిటీ ఆన్ డెమొగ్రాఫిక్ చేంజ్) కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఒక సంవత్సరంలోపు నివేదికను ఇవ్వాలని ఆ కమిటీకి నిర్దేశించారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ప్రకాశ్ ప్రభాకర్ నావ్లేకర్ చైర్మన్‌గా ఏర్పాటైన ఆ కమిటీలో మరో నలుగురు సభ్యులు ఉన్నారు. అందులో భారత జనగణన కమిషనర్ కూడా ఒకరు. విచిత్రం ఏమిటంటే కమిటీ చైర్మన్‌కు జనాభాలో వచ్చే అనేక రకాల మార్పులను శాస్త్రీయంగా అధ్యయనం చేసే డెమొగ్రఫీ వ్యవహారంతో అంతకుముందు పెద్దగా పరిచయం లేదు. మధ్యప్రదేశ్‌లో విశ్రాంత జీవితాన్ని గడుపుతున్న తనను ఉన్నతస్థాయి కమిటీకి చైర్మన్‌గా ప్రకటించటం ఆశ్చర్యం కలిగించిందని ఆయన వ్యాఖ్యానించినట్లు 'ద హిందూ' పత్రిక పేర్కొంది. కమిటీలో ఉన్న మిగతా ముగ్గురు కూడా (జనగణన కమిషనర్ మినహా) జనాభా అధ్యయన శాస్త్రంలో జాతీయస్థాయిలోనూ అంత పేరు ప్రఖ్యాతులు ఉన్నవారేమీ కాదు.పొట్టచేతపట్టుకుని సరిహద్దులను దాటుకుని వచ్చి కూలీనాలీ చేసుకోవటం ఈనాటి సమస్య కాదు. స్వాతంత్ర్యానికి ముందు నుంచీ ఉంది. ఉమ్మడి బెంగాల్ రాష్ట్రం నుంచి అసాంలోకి ముస్లింల వలసలను బ్రిటిష్ పాలకులు బాగా ప్రోత్సహించారు. అంతకుముందు అసాం రాజులూ ఆ పనిని చేశారు. ఇక స్వాతంత్ర్యానంతరం తూర్పుబెంగాల్‌లో ఆర్థిక పరిస్థితులు అస్తవ్యస్తం అయినప్పుడల్లా ఉపాధికోసం భారత భూభాగంలోకి ప్రజలు వలసలు రావటం సర్వసాధారణంగా మారింది. ఆ వలసలు బంగ్లాదేశ్ యుద్ధమప్పుడు ఇంకా ఉధృతం అయ్యాయి. ఆ తర్వాతా కొనసాగాయి. వలసలూ ఇతర కారణాలతో క్రమేపీ ముస్లిం జనాభా పెరగటం అసాం మధ్యతరగతిలో తీవ్ర అభద్రతా భావాన్ని సృష్టించింది. అసాం విద్యార్థుల సంఘం నేతృత్వంలో బెంగాలీయులకు వ్యతిరేకంగా అక్కడ ఉద్యమం వచ్చింది. ఆ ఉద్యమం ఎన్నో ఆటుపోట్లకు లోనైనా చివరకు వలసప్రజల విషయంలో ఒక ఒప్పందానికి దారితీసింది. 1985 ఆగస్టు 15న కుదిరిన ఆ ఒప్పందం ప్రకారం... 1971 మార్చి 24 అర్ధరాత్రి తర్వాత దేశంలోకి ప్రవేశించిన వారందరినీ అక్రమ వలసదారులుగా ప్రకటించి ఓటర్ల జాబితా నుంచి వాళ్ల పేర్లను తొలగించాలి. ఒప్పందం కుదిరి 40 ఏళ్లు గడిచిపోయింది. ఇప్పటికీ ఆ సమస్యకు పరిష్కారం లభించలేదు. 1971 మార్చి 24 అర్ధరాత్రి నాటికి అసాంలో అర్హులైన పౌరులనూ వారి వారసులనూ గుర్తించి నేషనల్ రిజిస్ట్రేషన్ ఆఫ్ సిటిజన్స్ (ఎన్ఆర్సీ) నవీకరించటం 2019లోనే పూర్తయినా దాన్ని ఇంకా నోటిఫై చేయలేదు. ఎన్నో వివాదాలు, అభ్యంతరాలతో ట్రైబ్యునళ్లు, కోర్టుల్లో కేసులు నమోదయ్యాయి. అక్రమ వలసదారులందరూ ముస్లింలేనని విపరీతంగా ప్రచారం జరిగినా ఎన్ఆర్సీ కసరత్తులో అది నిజం కాదని తేలింది. ఎన్ఆర్సీలో చోటుదక్కని ప్రజల సంఖ్య 19.06 లక్షలని నిర్ధారించారు. దాని ప్రకారం అక్రమ వలసదారులు అసాంలో అంతమంది మాత్రమే ఉన్నట్లు లెక్క. మిగతా 3.11 కోట్ల మంది అసాం స్థానికులే. 1,600 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి చేసిన కసరత్తులో తేలిన నిజం అదే. అక్రమ వలసదారుల్లో ఏ మతం వారు ఎంతమంది ఉన్నారో ఎన్ఆర్సీ తుదిజాబితాలో అధికారికంగా పేర్కొనలేదు. అనధికారిక అంచనాల ప్రకారం హిందువులే ఆ జాబితాలో ఎక్కువగా ఉన్నారు. బంగ్లాదేశ్ నుంచి హిందువులు వలసలు రావటం ఎప్పుడూ ఉంది. అన్ని పత్రాలూ పుచ్చుకుని వలసలు వచ్చే పరిస్థితి భారత ఉపఖండంలోనే కాదు, ప్రపంచంలోనే ఎక్కడా లేదు. అక్రమ వలసదారుల్లో హిందువులు ఎక్కువగా ఉండటానికి ప్రధానకారణం బంగ్లాదేశ్‌లో వారి సంఖ్య గతంలోనూ ఇప్పటికీ అధికంగానే ఉంది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, 1.3 కోట్ల మంది హిందువులు బంగ్లాదేశ్‌లో ఉన్నారు. బంగ్లాదేశ్ జనాభాలో హిందువుల శాతంలో తగ్గుదల ఉన్నా సంఖ్యాపరంగా చూస్తే పెరుగుదలే కనిపిస్తుంది.1951లో 92 లక్షల హిందూ జనాభా ఉంటే, ఇప్పుడది 1.3 కోట్లు అయింది. అసాం ఒప్పందం ప్రకారం అక్రమ వలసదారులను మతపరంగా విభజించి చూడటానికి వీల్లేదు. 1971 మార్చి 24 అర్ధరాత్రి తర్వాత దేశంలో కాలుపెట్టిన వాళ్లందరినీ అక్రమ వలసదారులుగానే భావించాలి. హిందువులకూ ముస్లింలకూ ఇదే సూత్రాన్ని వర్తింపచేయాలి.

# కొలీజియం సిఫార్సుకు రాష్ట్రపతి ఆమోదం

### సుప్రీంకోర్టు జడ్జీలుగా నేడు ఐదుగురి ప్రమాణం

సుప్రీంకోర్టుకు న్యాయమూర్తులుగా కొత్తగా ఐదుగురిని నియమించాలని సర్వోన్నత న్యాయస్థాన కొలీజియం ఇటీవల చేసిన సిఫార్సుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోద ముద్ర వేశారు. కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ విడివిడిగా వీరి నియామకాల ఉత్తర్వుల్ని జారీ చేసింది. వీరితో కలిపి సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 37కి చేరుతుంది. పంజాబ్ హరియాణా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శీల్‌నాగు, బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శ్రీచంద్రశేఖర్, మధ్యప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ సచ్‌దేవ, జమ్మూకశ్మీర్–లద్దాఖ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అరుణ్‌పల్లి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వెంకిట సుబ్రమణి మోహన పేర్లను సుప్రీంకోర్టు న్యాయమూర్తి పదవులకు మే 27న సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసిన విషయం తెలిసిందే. మంగళవారం ఉదయం 10.30 గంటలకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ వీరితో ప్రమాణం చేయించనున్నారు.

### న్యాయవాది నుంచి న్యాయమూర్తి స్థానానికి

సుప్రీంకోర్టులో ప్రస్తుతం పనిచేస్తున్న 32 మంది న్యాయమూర్తుల్లో జస్టిస్ బి.వి.నాగరత్న ఒక్కరే మహిళ. ఇప్పుడు సీనియర్ న్యాయవాది వి.మోహన రెండో మహిళ కానున్నారు. సుప్రీంకోర్టులో న్యాయవాదిగా ఉంటూ అదే న్యాయస్థానానికి జడ్జీ అయినవారి సంఖ్య 12కి చేరుతుంది. వీరిలో మహిళల్లోనైతే మోహన రెండోవారు. 2018లో ఇందు మల్హోత్రా మొదటగా ఈ అవకాశం పొందారు.
తాజా నియామకాల్లో జస్టిస్ శ్రీచంద్రశేఖర్‌కు అవకాశం కల్పించడం వల్ల ఝార్ఖండ్‌కు సుప్రీంకోర్టులో ప్రాతినిధ్యం దక్కినట్లవుతుంది.
తాజా నియామకాలతో తమిళనాడు మాతృరాష్ట్రంగా ఉన్న న్యాయమూర్తుల సంఖ్య నాలుగుకు చేరనుంది.
వయసు పరిమితుల రీత్యా కొత్త న్యాయమూర్తుల్లో ఎవ్వరూ సీజేఐగా పదోన్నతి పొందే అవకాశం లేదు.
సుప్రీంకోర్టులో ఈ నెలలో ఇద్దరు జడ్జీలు పదవీ విరమణ చేయనున్నారు. దీంతో మొత్తం మూడు స్థానాలు ఖాళీ అయినట్లవుతుంది.

## పొగాకు బోర్డును ముట్టడించిన రైతులు

గుంటూరు(జిల్లాపరిషత్తు), రాష్ట్రంలో పొగాకు కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు బోర్డు తక్షణం రూ.500 కోట్లు కేటాయించాలని మాజీ మంత్రి, రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు డిమాండ్ చేశారు. ఉమ్మడి ప్రకాశం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, గుంటూరు, ఉభయగోదావరి జిల్లాల రైతులు సోమవారం రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో గుంటూరులోని పొగాకు బోర్డు కార్యాలయాన్ని ముట్టడించారు. పోలీసులు అడ్డుకోవడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. బోర్డు ఛైర్మన్ యశ్వంత్‌కుమార్, ఈడీ విశ్వశ్రీ అక్కడికి వచ్చి మాట్లాడారు. అనంతరం బోర్డు సమావేశ మందిరంలో సంఘ నాయకులతో సమావేశమయ్యారు. శోభనాద్రీశ్వరరావు, ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.కృష్ణయ్య, కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, సంయుక్త కిసాన్ మోర్చా స్టీరింగ్ కమిటీ సభ్యుడు చుండూరు రంగారావు మాట్లాడుతూ పొగాకు కొనుగోళ్లు వేగవంతం చేయకుంటే రైతులు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతారని ఆందోళన వ్యక్తంచేశారు. రైతు పండించిన చివరి కిలో వరకు కొనుగోలు చేయిస్తామని ఛైర్మన్ యశ్వంత్‌కుమార్ వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏపీ కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుజ్జుల ఈశ్వరయ్య, రాష్ట్ర నాయకులు శ్రీనివాసరెడ్డి, అఖిల భారత కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వెలిగొండ ప్రాజెక్టు సొరంగంలోంచి.. టీబీఎం తొలగింపు చర్యలు ప్రారంభం

పెద్దదోర్నాల, మార్కాపురం జిల్లా పెద్దదోర్నాల మండలం కొత్తూరు గ్రామంలో పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంలో రెండో సొరంగం తవ్వేందుకు వినియోగించిన టీబీఎం (టన్నెల్ బోరింగ్ యంత్రం) తొలగింపు పనులను సోమవారం ప్రారంభించారు. ప్రాజెక్టులోని నల్లమల సాగర్‌కు కృష్ణా జలాలు తరలించేందుకు నల్లమల గర్భంలో రెండు సమాంతర సొరంగాలను కొత్తూరు సమీపంలో నిర్మించారు. తొలి సొరంగం 7 మీటర్ల వ్యాసం, రెండో సొరంగం 9.2 మీటర్ల వ్యాసంతో నిర్మించారు. ఆ పనులు నల్లమల అభయారణ్యంలో చేయాల్సి ఉండడంతో.. వన్యప్రాణి సంరక్షణ, పర్యావరణ నిబంధనల ప్రకారం సొరంగాలు తవ్వకంలో పేలుళ్లు జరపకుండా విదేశాల నుంచి టీబీఎం(టన్నెల్ బోరింగ్ యంత్రం)లను దిగుమతి చేసుకున్నారు. వాటిలో తొలి సొరంగాన్ని 17.8 కిలోమీటర్లు తవ్విన టీబీఎంను 2021లో బయటకు తీశారు. దానిని లోపలే ధ్వంసం చేసి విడిభాగాలను బయటకు తెచ్చేందుకు అప్పట్లో నాలుగు నెలల సమయం పట్టింది.
రెండో సొరంగంలో 11.8 కిలోమీటర్ల వద్ద ఉన్న టీబీఎంను బయటకు తెచ్చే పనిని ప్రత్యేక నిపుణులకు అప్పగించారు. 175 మీటర్ల పొడవు వెయ్యి టన్నుల బరువు ఉండే ఈ యంత్రానికి ఉండే విడి భాగాలను తొలిచే పని చేపట్టారు. దాని వెనుకవైపు నుంచి ఒక్కో భాగాన్ని వెల్డింగ్‌తో తొలగిస్తున్నారు. అనంతరం ఆ భాగాలను టిప్పర్‌లో వేసి బయటకు తెస్తున్నారు. ఈ పనిని రెండు నెలల్లో పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఆ దిశగా పనులు చేయిస్తున్నామని ఇంజినీరింగ్ అధికారులు చెబుతున్నారు. టీబీఎంలో ఉండే కట్టర్ హెడ్‌ను ముక్కలుగా చేసి ఆ ప్రాంతంలోనే పూడ్చనున్నారు. ఈ పని పూర్తయితేనే రెండో సొరంగంలో కృష్ణా జలాలు ప్రవహించే అవకాశం ఉంటుంది.

## ప్రపంచపటంలో 'ఏపీ' నిలిచింది!

అమరావతి: సమర్థ నాయకత్వం.. నిర్ణయాలు తీసుకోవడంలో వేగం ఏపీని ప్రపంచ పటంలో నిలిపాయని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. 'అభివృద్ధికి కొత్త సరిహద్దులు' పేరుతో బ్యాంక్ ఆఫ్ అమెరికా ఆధ్వర్యంలో ముంబయిలో నిర్వహించిన ఇండియా కాన్ఫరెన్స్–2026లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'భారతదేశాన్ని భవిష్యత్‌కు సిద్ధం చేయడం.. ఆంధ్రప్రదేశ్ అనుభవం' అనే థీమ్‌పై నిర్వహించిన ఫైర్ సైడ్ చాట్‌లో పలు ప్రశ్నలకు మంత్రి సమాధానాలు ఇచ్చారు. కార్యక్రమానికి సమన్వయకర్తగా కంట్రీ ఎగ్జిక్యూటివ్, ఇండియా సీఈవో విక్రమ్ సాహు వ్యవహరించారు. మంత్రి మాట్లాడుతూ.. 'కొత్త రాష్ట్రమైన ఏపీ ప్రగతికి మూడు కారణాలు ఉన్నాయి. కొత్త నగరాలు నిర్మించడం.. ఎకో సిస్టమ్‌ల సృష్టిలో చంద్రబాబుకు ఉన్న అనుభవం మొదటి కారణం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ రెండోది. విశాఖకు గూగుల్ డేటా సెంటర్ తీసుకొచ్చాం. ఆర్సెలార్ మిత్తల్ ప్రాజెక్టును 17 నెలల్లో ప్రారంభించగలిగాం. ఏపీలో ఉన్న డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ మూడోది' అని పేరొన్నారు.

## త్వరలో యోగా ప్రచార పరిషత్

రాష్ట్రంలో యోగాను ఒక రోజు వేడుకగా కాకుండా ప్రతి ఇంట్లో నిత్య సాధనంగా మార్చేందుకు త్వరలో 'ఏపీ యోగా ప్రచార పరిషత్'ను ప్రారంభిస్తున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనకు సీఎం ఆమోదం లభించిందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో మూడు ప్రాంతీయ కార్యాలయాలు ఏర్పాటవుతాయన్నారు. సచివాలయంలో సోమవారం వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి సౌరభ్ గౌర్, కమిషనర్ వీరపాండియన్, యోగా, ప్రకృతి వైద్య ప్రభుత్వ సలహాదారు మంతెన సత్యనారాయణరాజుతో కలిసి మంత్రి విలేకరులతో మాట్లాడారు. "యోగాంధ్ర–2026' పేరుతో ఈ నెల 7 నుంచి 20 వరకు రెండు వారాల పాటు ప్రత్యేక యోగా కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నాం. యోగాపై రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయిలో ప్రజలకు పోటీలు ఏర్పాటు చేస్తున్నాం. వ్యక్తిగత విభాగంలో ఆసనాల ప్రదర్శన, ప్రాణాయామం, బృంద విభాగంలో సింక్రనైజ్డ్ గ్రూప్ యోగా, జ్ఞాన ఆధారితంగా యోగా, క్విజ్, వ్యాస రచన వంటి పోటీలు ఉంటాయి. 21న అమరావతిలో కృష్ణా నది వంతెనపై నిర్వహించే కార్యక్రమానికి సీఎం హాజరు కానున్నారు. అక్కడ 25వేల మంది పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నాం. అదే రోజు జిల్లా, గ్రామ, వార్డు స్వర్ణ కార్యాలయాల స్థాయిలోనూ యోగా ఉత్సవాలు నిర్వహిస్తాం. రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు కోటిమంది పాల్గొంటారు. రెండు వారాల ఉత్సవాలతోపాటు ముగింపు కార్యక్రమానికి రూ.10 కోట్ల మంజూరు కోసం ఆర్థికశాఖకు ప్రతిపాదనలు పంపాం' అని మంత్రి సత్యకుమార్ వివరించారు.

### 4 విభాగాల్లో 90 వీడియోలు

'అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇంటింటికీ యోగాను అందించే క్రమంలో నాలుగు విభాగాల్లో 90 వీడియోలు రూపొందించాం. రోగ నివారణకు ప్రత్యేక ఆసనాలు, రోజువారీ సాధన, యోగ సందేహాలు, ఇతరత్రా ఆసనాల వీడియోలను డౌన్‌లోడ్ చేసుకోడానికి వాట్సప్ నంబరు 8142404888కి హాయ్ అని టైప్ చేయాలి. వెంటనే క్యూఆర్ కోడ్ వస్తుంది. దాన్ని స్కాన్ చేస్తే గూగుల్ డ్రైవ్ లింక్ ద్వారా వీడియోలు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. వీటిని ఈ నెల రోజులే కాకుండా తరువాత ఎప్పుడైనా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు' అని యోగా, ప్రకృతి వైద్య ప్రభుత్వ సలహాదారు మంతెన సత్యనారాయణరాజు తెలిపారు.

## సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం: సీఎం రేవంత్‌రెడ్డి

"తెలంగాణ కల సాకారం చేసిన నాటి ప్రధాని మన్మోహన్ సింగ్, కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీకి ధన్యవాదాలు. 'పుట్టుక నీది, చావు నీది.. బతుకంతా దేశానిది' అని కాళోజీ అన్నారు. కాళోజీ స్ఫూర్తితో.. అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్రహితం కోసం పని చేస్తున్నాం. మాది ప్రజలు ఆకాంక్షలు నెరవేర్చే ప్రజా ప్రభుత్వం. గత 30 నెలల్లో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో విజయవంతమయ్యాం. తెలంగాణ విజన్–2047 లక్ష్యం సాధించే దిశగా వెళ్తున్నాం. రైతులను వ్యవసాయ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతాం.న్యాయపరమైన సమస్యలు లేకుండా అత్యంత పారదర్శకంగా 67 వేలకుపైగా ఉద్యోగాలు భర్తీ చేశాం. ఈ నెలలోనే టీజీపీఎస్సీ ద్వారా ఇంజినీరింగ్, పీసీబీ, అటవీశాఖ, టౌన్‌ప్లానింగ్, విద్యాశాఖలో ఉద్యోగాలకు మరిన్ని నోటిఫికేషన్లు వస్తాయి. ఉద్యోగాల నోటిఫికేషన్ల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది. 1,362 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీప్రైమరీ తరగతులు ప్రారంభించాం. ఈ ఏడాది అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో బ్రేక్‌ఫాస్ట్ పెడుతున్నాం. జూనియర్ కళాశాల విద్యార్థులకూ మధ్యాహ్న భోజనం అమలు చేస్తాం.పేదలకు సొంతిళ్లు సాకారం అనేది మాటల్లో చెప్పలేనిది. పేదలను అద్దె ఇళ్ల బాధల నుంచి విముక్తి చేయాలని నిర్ణయించాం. 13 నెలల కాలంలో 1.25 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాం. రూ.22 వేల కోట్లతో పేదల ఇళ్ల కోసం ఖర్చు చేస్తున్నాం. ఈ ఆర్థిక సంవత్సరంలోనూ 3.50 లక్షల ఇళ్లను మంజూరు చేశాం. ఈసారి క్యూర్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తాం. పేదలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కొత్త రేషన్‌కార్డులు ఇచ్చాం." అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన పోలీసు అధికారులకు విశిష్టసేవా పురస్కారాలను ప్రదానం చేశారు.

# మృత్యువులోనూ విడదీయని బంధం...అక్కాచెల్లెళ్ల సజీవదహనం.

**- పూర్తిగా దర్యాప్తు కొనసాగిస్తున్న సిఐ రమేష్ బాబు**
**- కుటుంబ సభ్యులకు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పరామర్శ**
**- ప్రగాఢ సానుభూతిని ప్రకటించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్**

గాయత్రి న్యూస్ ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్



ఏలూరు జిల్లా, వేలేరుపాడులోని ఓ ఇంట్లో గ్యాస్ సిలిండర్లు పేలి అక్కాచెల్లెళ్ళు మృతి చెందిన ఘటన సోమవారం అర్ధరాత్రి తర్వాత జరిగింది.
సూర్యాపేట జిల్లా,కాసర్లపాడు గ్రామానికి చెందిన సిరి పూలమ్మ(70), తన చెల్లెలు వేలేరుపాడు కు చెందిన వగలగాని సావిత్రి (65)ని చూడటానికి రెండు రోజుల క్రితం వేలేరుపాడు కు వచ్చిందని బంధువులు చెబుతున్నారు.స్థానికులు చెప్పిన వివరాలిలా ఉన్నాయి. సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత అకస్మాత్తుగా వారి ఇంట్లో మంటలు చెలరేగి, రెండు గ్యాస్ సిలిండర్లు పేలిన శబ్దం వినిపించింది.దాంతోపాటు ఉలిక్కిపడి లేచిన చుట్టుపక్కల ఉన్నవాళ్లు చూసేసరికి భారీగా మంటలు వ్యాపించాయి.దీంతో పక్కనే ఉన్న లక్ష్మీ అనే మహిళ ఇల్లు పూర్తిగా దగ్ధమైంది స్థానికులు చెబుతున్నారు.ఆ సమయంలో లక్ష్మీ కుటుంబసభ్యులు ఊరికి వెళ్లడంతో ప్రాణాపాయం తప్పింది.కాగా ఈ విషయం తెలుసుకున్న సీఐ రమేష్ బాబు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.పక్కపక్కనే మంచాలపై ఉన్న అక్కాచెల్లెళ్ళ శవాలు మాంసపు ముద్దలుగా పడిఉన్నాయి.కొంతనగదు కాలి బూడిద కాగా,బంగారం కరిగి ముద్దగా మారిందని స్థానికులు చెబుతున్నారు.

## మృతుల కుటుంబ సభ్యులకు పోలవరం ఎమ్మెల్యే పరామర్శ

వెలేరుపాడు మండల కేంద్రంలో మంగళవారం తెల్లవారుజామున జరిగిన విషాదకర అగ్నిప్రమాద ఘటనలో మృతి చెందిన మహిళల కుటుంబ సభ్యులను పోలవరం ఎమ్మెల్యే చిర్రి. బాలరాజు మంగళవారం పరామర్శించారు. ప్రమాద వార్త తెలుసుకున్న వెంటనే ఆయన సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించి బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ ఘటనలో ఒక ఇంటిలో నిద్రిస్తున్న అక్కాచెల్లెళ్ళు అగ్నికి ఆహుతై మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఎమ్మెల్యే తెలిపారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ప్రభుత్వం తరఫున అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.అనంతరం ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, పోలీసు అధికారులతో ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులు ఘటనపై అనుమానాలు వ్యక్తం చేసిన నేపథ్యంలో పోలీసులు దీనిని అనుమానాస్పద ఘటనగా కేసునమోదు చేసి,




క్లూస్ టీమ్‌తో పాటు ప్రత్యేక బృందాల సహాయంతో దర్యాప్తు చేపట్టినట్లు వివరించారు. ఘటనకు గల అసలు కారణాలను వెలికితీసేందుకు అన్ని కోణాల్లో విచారణను వేగవంతం చేసి, పూర్తి స్థాయి స్పష్టత తీసుకువస్తామని అధికారులు ఎమ్మెల్యేకు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి. బాలరాజు మాట్లాడుతూ, బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇలాంటి విషాద ఘటనలు పునరావృతం కాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు గణేశుల. ఆదినారాయణ, బీజేపీ మండల అధ్యక్షులు ఓలేటి. బాలకృష్ణ, బీజేపీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సారె. బాబ్జి, ఏలూరు జిల్లా ఎస్ సి మోర్చా సెక్రటరీ ములకలపల్లి. నరసింహారావు,జనసేన పార్టీ నాయకులు మెచినేని. సంజయ్, కొవ్వాల. క్రాంతి, పొట్ల. మోహన్ దొర, దేవినేని. సుధాకర్, ఎం.డి. షాను, మాచర్ల.వెంకటేశ్వర్లు, కోడూరి. నాగు, గాలి.బాలరాజు, సోడే. కల్యాణ్, కమ్మచిచ్చు.సాయి తదితరులు పాల్గొన్నారు.

# చందుర్తి తహశీల్దార్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గాయత్రి న్యూస్




రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ భూపతి జెండాను ఆవిష్కరించి జై తెలంగాణ జై జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ తెలంగాణా ప్రత్యేక రాష్ట్రం సాదించడం లో ఎంతో మంది అగ్నికి ఆహుతు లయ్యరని అట్టి అమరవీరుల త్యాగాల వల్లే ఇట్టి మన తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డదని గుర్తు చేసారు . ఈ కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్ శ్రీలత, ఆర్ ఐ లు శ్రీనివాస్, మహేందర్ , సీనియర్ సహాయకులు వెంకట కృష్ణ రెడ్డి మరియు జి పి శీ లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# నక్కల కాలువ వంతెన ప్రమాదకర స్థితి

**- మరమ్మతులు చేపట్టాలని కాంగ్రెస్ డిమాండ్**



శ్రీకాళహస్తి, జూన్ 2,గాయత్రి న్యూస్ :రిపోర్టర్ : రంజిత్
పట్టణంలోని 29వ వార్డులో గల నక్కల కాలువ వంతెన ప్రమాదకర స్థితికి చేరిందని కాంగ్రెస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. గత ఏడాది నిర్మించిన మురుగు కాలువ కారణంగా వర్షాకాలంలో మట్టి కోతకు గురై వంతెన వద్ద రిటర్నింగ్ వాల్ దెబ్బతిందని తెలిపారు. అనంతరం వంతెన కూడా శిథిలావస్థకు చేరి కూలిపోయే ప్రమాదం నెలకొన్నట్లు పేర్కొన్నారు.ఈ సమస్యపై గత కొన్ని నెలలుగా సంబంధిత శాఖల అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు అందజేసినా స్పందన లేదని కాంగ్రెస్ నాయకుడు తలపా దామోదరం రెడ్డి ఆరోపించారు. ఇటీవల మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయగా, ఆయన సానుకూలంగా స్పందించి తక్షణ నివారణ చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ మార్గం ద్వారా ప్రతిరోజూ వేలాది మంది భక్తులు శ్రీకాళహస్తీశ్వరస్వామి దర్శనానికి వెళ్తుండటంతో, వంతెనకు మరింత నష్టం కలగకుండా వెంటనే మరమ్మతులు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రాహుల్ రాయల్, ఆంటోనీ, మురళి రెడ్డి, జోసెఫ్, కృష్ణసాయి, నాగరాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపిఏఐఎంఎస్ 2.0 యాప్‌తో రైతుకు మేలు

**- సరైన పరిమాణం లో సరైన ఎరువు లభ్యం అని తెలిపిన కుక్కునూరు మండల వ్యవసాయ అధికారి.**



గాయత్రి న్యూస్ ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్
స్థానిక రైతుభరోస కార్యాలయంలో ఖరీఫ్--2026 సీజన్‌కు సంబంధించి యూరియా, డీఏపీ మరియు ఇతర కాంప్లెక్స్ ఎరువుల సరఫరాపై రైతుల్లో నెలకొన్న అపోహలను నివృత్తి చేయుటకు మండల వ్యవసాయ అధికారి శ్రీ ఆర్. బాలాజీ అధ్యక్షతన రైతులు, ఎరువుల డీలర్లు మరియు మండలంలోని రైతు సేవా కేంద్రాల సిబ్బందితో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ,రైతు సాగు చేస్తున్న ప్రతి ఒక్క సెంటు భూమికి అవసరమైన యూరియా, డీఏపీ మరియు ఇతర ఎరువులను ప్రభుత్వం అందించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. రైతులు ఎవరూ "యూరియా అందదు", "ఎరువులు సరిపోవు" వంటి వదంతులను నమ్మవద్దని, ప్రభుత్వం తగిన ప్రణాళికతో ఎరువుల సరఫరా చేపడుతోందని స్పష్టం చేశారు.2025 ఖరీఫ్ సీజన్‌లో ఈ-క్రాప్ నమోదు చేయించుకున్న ప్రతి రైతు వివరాలు సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో ఇప్పటికే నమోదై ఉన్నాయని తెలిపారు. రైతుల పేరు, పంట వివరాలు, విస్తీర్ణం వంటి అంశాల్లో మార్పులు అవసరమైతే ఆర్ ఎస్కే సిబ్బంది వెబ్ లాగిన్ ద్వారా సవరణలు చేయగల అవకాశముందని వివరించారు. అయితే ఇప్పటికే నమోదు చేసిన విస్తీర్ణాన్ని పెంచే అవకాశం ఉండదని తెలిపారు.అదేవిధంగా, కుక్కునూరు మండలంలోని ముంపు ప్రాంతాలు, వెబ్‌ల్యాండ్‌లో నమోదు కాని భూములు మరియు ఇతర ప్రత్యేక పరిస్థితుల్లో సాగు చేస్తున్న రైతులు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలోని ప్రత్యేక వెబ్ లాగిన్ ద్వారా తమ వివరాలు నమోదు చేసుకోవచ్చని రైతులకు సూచించారు.వ్యవసాయ శాఖ ప్రవేశపెట్టిన ఏపీ ఏఐఎంఎస్ 2.0 యాప్ ద్వారా రైతుల పంట వివరాల ఆధారంగా మాత్రమే ఈ ఖరీఫ్ సీజన్‌లో ఎరువుల పంపిణీ నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ విధానం ద్వారా సరైన రైతుకు, సరైన సమయంలో, అవసరమైన పరిమాణంలో ఎరువులు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఎరువుల పంపిణీ పంటల అవసరాలను బట్టి రెండు నుండి మూడు దఫాలుగా జరుగుతుందని తెలిపారు. మొదటి దఫా ఎరువులు తీసుకున్న తరువాత రెండవ దఫా పొందేందుకు సుమారు 15 నుండి 20 రోజుల వ్యవధి ఉండవచ్చని రైతులకు వివరించారు.మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలకు సంబంధిత ఎరువుల డీలర్లను మ్యాపింగ్ చేసినట్లు తెలిపారు. రైతులు తమకు అనుకూలమైన డీలర్ వద్దకు వెళ్లి ఆధార్ నంబర్ సమర్పించిన తర్వాత, డీలర్ తన వెబ్ లాగిన్ ద్వారా ఓటిపి ఆధారంగా రైతు వివరాలను ధృవీకరిస్తారని చెప్పారు. అనంతరం రైతుకు కేటాయించిన దఫాల వారీగా యూరియా, డీఏపీ మరియు ఇతర ఎరువులను డీబీటీ యంత్రం ద్వారా వేలిముద్ర లేదా ఓటిపి ధృవీకరణ అనంతరం అందజేయడం జరుగుతుందని వివరించారు.రైతులు ఎవరూ వదంతులను నమ్మకుండా, సమీప రైతు సేవా కేంద్రం మరియు మండల వ్యవసాయ శాఖ అధికారిని సంప్రదించి సరైన సమాచారం తెలుసుకోవాలని సూచించారు. ప్రతి అర్హత కలిగిన రైతుకు అవసరమైన ఎరువులు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.సమావేశంలో పాల్గొన్న రైతులు అడిగిన వివిధ ప్రశ్నలకు మండల వ్యవసాయ అధికారి సమగ్ర సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు, ఆర్ ఎస్కేసిబ్బంది, ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీపై వైసీపీ విమర్శలు హాస్యాస్పదం

**- ఉద్యోగాలు ఇవ్వని వారికి ప్రశ్నించే అర్హత లేదు: ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి**

శ్రీకాళహస్తి, జూన్ 2, గాయత్రి న్యూస్ : రిపోర్టర్ : రంజిత్
మెగా డీఎస్సీ నియామకాలపై వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, ప్రజలు వాటిని నమ్మరని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క మెగా డీఎస్సీ కూడా నిర్వహించకుండా నిరుద్యోగ యువతను మోసం చేసిన నాయకులు నేడు డీఎస్సీపై మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు.ఎన్నికల హామీ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీపై తొలి సంతకం చేశారని ఆయన గుర్తు చేశారు. కేవలం 148 రోజుల్లోనే 15,941 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి వేలాది మంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు.డీఎస్సీ ప్రక్రియను అడ్డుకునేందుకు అనేక కోర్టు కేసులు వచ్చినప్పటికీ ప్రభుత్వం వెనక్కి తగ్గకుండా పారదర్శకంగా నియామకాలు పూర్తి చేసిందన్నారు. దేశంలోనే విశ్వసనీయ సంస్థ టీసీఎస్ అయాన్ ఆధ్వర్యంలో సీబీటీ విధానంలో పరీక్షలు నిర్వహించడంతో ఎంపిక ప్రక్రియపై ఎలాంటి సందేహాలకు తావులేకుండా చేశామని తెలిపారు. అభ్యర్థుల మెరిట్ జాబితాలు, ర్యాంకులు, రిజర్వేషన్ల అమలు తదితర వివరాలను బహిరంగంగా అందుబాటులో ఉంచి పూర్తి పారదర్శకత పాటించామని చెప్పారు. ఎస్సీ వర్గీకరణ, మహిళలు, దివ్యాంగుల రిజర్వేషన్ల అమలులో కూడా ప్రభుత్వం నిబద్ధతతో వ్యవహరించిందన్నారు.ప్రస్తుతం వైసీపీ నేతలు డీఎస్సీ పేరుతో రాజకీయ డ్రామాలకు తెరలేపుతున్నారని, నిరుద్యోగ యువత పేరును వాడుకుని ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. గతంలో ఉద్యోగాలు ఇవ్వలేకపోయిన నాయకులు ఇప్పుడు ఉద్యోగాలు పొందిన యువత తరఫున మాట్లాడుతున్నట్లు నటించడం ప్రజలను మోసం చేసే మరో ప్రయత్నమని అన్నారు.నిరుద్యోగుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయడం, అసత్య ప్రచారాలతో గందరగోళం సృష్టించడం మానుకోవాలని హెచ్చరించిన ఎమ్మెల్యే, వైసీపీ గత వైఫల్యాలను ప్రజలు మర్చిపోలేదని



అన్నారు. ఉద్యోగాలు ఇవ్వకుండా యువతను మోసం చేసిన వారికి, ఉద్యోగాలు కల్పించిన ప్రభుత్వాన్ని ప్రశ్నించే నైతిక హక్కు లేదని స్పష్టం చేశారు.

# నాగోలు రమణరెడ్డికి ఘన నివాళి

తొట్టంబేడు, జూన్ 2,గాయత్రి న్యూస్ : రిపోర్టర్ : రంజిత్
తొట్టంబేడు మండలం పెద్ద కన్నలి గ్రామానికి చెందిన నాగోలు రమణరెడ్డి ఇటీవల మృతి చెందగా, వారి భౌతికకాయానికి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కనాలి ప్రతాప్‌రెడ్డి పాల్గొని నివాళులర్పించారు. గ్రామస్థులు, కుటుంబ సభ్యులు హాజరయ్యారు.



# ఐ టి ఐ దరఖాస్తులు ఆహ్వానం

**- డైరెక్టర్ ప్రసన్నకుమార్**




**గాయత్రి న్యూస్**
ఐటిఐ లో చేరే విద్యార్థులు జూన్ 30వ తేదీ లోపు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని పొన్నూరు భారత్ ఐటిఐ డైరెక్టర్ వై వి ప్రసన్నకుమార్ తెలిపారు. మంగళవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. పొన్నూరు భారత్ ఐటిఐ లో చేరేందుకు విద్యార్థులు 17 11 ఎంపిక చేసుకుని దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినీ ,విద్యార్థులు ఉన్నత భవిష్యత్తు కొరకు సాంకేతిక విద్యను ఎంపిక చేసుకొని తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. తమ కళాశాల 1991లో స్థాపించటం జరిగిందని ఇప్పటివరకు 35 సంవత్సరాల కాలంలో 4500 మంది విద్యార్థులను తమ కళాశాలలో ఉత్తమ సాంకేతిక విద్యను అందించి వారి భవిష్యత్తు ఉన్నతికి తోడ్పడినట్లు పేర్కొన్నారు. భారత్ ఐటిఐ కళాశాలలో విద్యనభ్యసించిన వారు ప్రస్తుతం దేశంలోని వివిధ రంగాలలో తమ సత్తా చాటుతున్నారని తెలిపారు. ప్రధానంగా ఆర్టీసీ ,రైల్వే ,విద్యుత్ శాఖల తో పాటు సూళ్లూరుపేట షార్ ఎయిర్ ఫోర్సులో ఉద్యోగులుగా కొనసాగుతున్నారని గుర్తు చేశారు.. తమ కళాశాలలో ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, ఎలక్ట్రానిక్ ,మెకానిక్, మెకానిక్ డీజిల్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రతి ఏడాది విద్యార్థులకు మూడు నెలల ఇండస్ట్రియల్ ఆన్ జాబ్ ట్రైనింగ్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ట్రైనింగ్ సమయంలో 15 నుంచి 18 వేల వరకు స్టైఫండ్ కూడా ఇస్తున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనారిటీ, ఓసి విద్యార్థులకు ప్రభుత్వ నిబంధనల మేరకు ఫీజు రీఎంబర్స్మెంట్, స్కాలర్షిప్ సౌకర్యం కలదని అలానే ప్రభుత్వ హాస్టల్ వసతి కూడా అందుబాటులో ఉందని అన్నారు. ప్రస్తుతం టెక్నాలజీ యుగంలో విద్యార్థులు తమ ఆలోచనలకు కళాశాలలో ఉత్తమ విద్యతో పాటు క్రమశిక్షణ ఇస్తుందని తెలిపారు. పూర్తి వివరాలకు కళాశాలలో సంప్రదించాలని లేదా ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవాలని డైరెక్టర్ ప్రసన్నకుమార్ కోరారు. ఫోన్ నెంబర్..9440751721,7989445263...

# నందిగామలో ఇంటింటికీ బడి పిలుస్తుంది

**- అడ్మిషన్ ఫారంతో విద్యార్థుల ఇంటికి వెళ్లిన డీఈవో బృందం**

**గాయత్రి న్యూస్**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన “బడి పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖాధికారులు స్వయంగా రంగంలోకి దిగారు ది 2/06/26 మంగళవారం ఉదయం నందిగామ పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో డీఈవో చంద్రకళ, డివైఈవో గురునాథం, నందిగామ మండల విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయుల బృందం ఇంటింటికీ వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి అవగాహన కల్పించారు ఈ సందర్భంగా డీఈవో చంద్రకళ స్వయంగా ఒక కుటుంబానికి చెందిన విద్యార్థికి అడ్మిషన్ ఫారంను అందజేశారు. పిల్లల తల్లితో మాట్లాడి ప్రభుత్వ పాఠశాలల్లో లభించే సౌకర్యాలను వివరించారు. మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, తల్లికి వందనం విద్యా కానుక, తల్లికి వందనం వంటి పథకాల గురించి తెలిపారు.డీఈవో చంద్రకళ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు ఒక్కరు కూడా బడికి దూరం కాకూడదు. ప్రభుత్వ బడుల్లో కార్పొరేట్ స్థాయి విద్య అందిస్తున్నాం. తల్లిదండ్రులు ముందుకు వచ్చి పిల్లలను చేర్పించాలి” అని కోరారు డివైఈవో గురునాథం మాట్లాడుతూ, జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభం అవుతున్నాయని, మొదటి రోజే



100% హాజరు ఉండేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు,ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# పేదల స్థలాలపై కన్నేస్తే సహించం-దవులూరి దొరబాబు

**- రామేశ్వరం మెట్ట ఇళ్ల స్థలాల పరిరక్షణకు భారీ నిరసన**
**- ఆర్డీవో కార్యాలయం వద్ద వైసీపీ ఆధ్వర్యంలో భారీ నిరసన**
**- పేదలకు అన్యాయం జరిగితే ఉద్యమం మరింత తీవ్రం**

**గాయత్రి న్యూస్**
కాకినాడ జిల్లా పెద్దాపురం మండలంలోని 11 గ్రామాలకు చెందిన పేదలకు గతంలో వైసీపీ ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల స్థలాలను కార్పొరేట్ సంస్థలు, కాలుష్య పరిశ్రమలకు కేటాయించే ప్రయత్నాలను నిరసిస్తూ పెద్దాపురం నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం వద్ద భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్



జగన్మోహన్రెడ్డి హయాంలో రామేశ్వరం మెట్ట ప్రాంతంలో పేదలకు కేటాయించిన ఇళ్ల స్థలాలను ఎలాంటి ప్రత్యామ్నాయం చూపకుండా ఇతర అవసరాలకు వినియోగించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని నిరసనకారులు ఆరోపించారు.మండుటెండను సైతం లెక్కచేయకుండా పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు,మహిళలు,వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొనడంతో ఆర్డీవో కార్యాలయ ప్రాంగణం జనసంద్రంగా మారింది.నిరసన అనంతరం ఆర్డీవోను కలిసి వినతిపత్రం అందజేసిన దొరబాబు,పేదల హక్కులను కాపాడాలని కోరారు.దీనిపై స్పందించిన ఆర్డీవో,తాను ఇటీవలే బాధ్యతలు స్వీకరించినందున సమస్యను పూర్తిగా పరిశీలించేందుకు నాలుగు రోజుల సమయం ఇవ్వాలని కోరుతూ దవులూరి దొరబాబు సమక్షంలోనే న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఆర్డీవో హామీ నేపథ్యంలో తాత్కాలికంగా నిరసనను విరమిస్తున్నట్లు దొరబాబు ప్రకటించారు.అయితే నాలుగు రోజుల తర్వాత కూడా పేదలకు న్యాయం జరగకపోతే మరింత భారీ స్థాయిలో ఉద్యమాన్ని చేపట్టి ప్రజల పక్షాన పోరాటాన్ని ఉధృతం చేస్తామని దవులూరి దొరబాబు హెచ్చరించారు.

# యువశక్తికి కొత్త నిర్వచనం యూత్ టైం బ్యాంక్

**- జీజీహెచ్‌లో 73వ రోజు సేవలను పరిశీలించిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**గాయత్రి న్యూస్**
విజయవాడ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి (జీజీహెచ్)లో వినూత్నంగా అమలు చేస్తున్న యూత్ టైం బ్యాంక్ కార్యక్రమం యువత సేవాభావానికి కొత్త దిశను చూపుతోందని డా. జి.లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమం 73వ రోజు కొనసాగుతున్న సేవలను మంగళవారం ఆయన పరిశీలించారు. యూత్ టైం బ్యాంక్ సేవల్లో భాగంగా దనేకుల ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్ట్ విద్యార్థులు, వాసవ్య మహిళా మండలి వాలంటీర్లు పాల్గొనగా వారు అందిస్తున్న సేవలపై ఆనందం వ్యక్తం చేశారు. రోగులు, వారి సహాయకులకు మార్గదర్శనం చేయడం, అవసరమైన సమాచారం అందించడం, ఆసుపత్రిలో సేవలను సులభతరం చేయడంలో యువత చురుకుగా పాల్గొనడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజ సేవలో యువత భాగస్వామ్యం పెరగడం అభినందనీయమని, ఇటువంటి కార్యక్రమాలు బాధ్యతాయుత పౌరసత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. యూత్ టైం బ్యాంక్ ద్వారా యువత తమ సమయాన్ని సమాజానికి అంకితం చేస్తూ సేవా దృక్పథాన్ని చాటుతున్నారని పేర్కొన్నారు. విజయవాడలో ప్రతి సోమవారం కలెక్టరేట్ లో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో బ్యాంకు సేవలు విస్తరించడం మైలురాయిగా తెలిపారు అదేవిధంగా ఇంద్రకీలాద్రిపై కూడా సేవలు విస్తరించాలంటూ యువజన సంక్షేమ శాఖ జిల్లా ముఖ్య కార్యనిర్వాహణాధికారి డా. కొల్లేటి రమేష్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్, ఆర్ఎంవో తదితరులు పాల్గొన్నారు.

# కాళ్ళు, చేతులు పోగొట్టుకున్న వారికి సేవలు చేసే అవకాశాన్ని భగవంతుడు కల్పించడం నా అదృష్టం

**- లయన్ ప్రతాప్ కుమార్**



**గాయత్రి న్యూస్**
మండల పరిధిలోని అముజూరు గ్రామానికి చెందిన లయన్ ప్రతాప్ కుమార్ మారుమూల గ్రామాల్లో కాళ్ల చేతులు వివిధ ఆక్సిడెంట్ లో పోగొట్టుకున్న వారికి మానవత్వంతో వారికి భారత్ వికాస్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా లయన్ సౌజన్య సహకారంతో కాళ్ళు, చేతులు పెట్టించడం జరుగుతుంది. దీనిలో భాగంగా లయన్ ప్రతాప్ కుమార్ వీరందరినీ మారుమూల గ్రామం నుంచి నిజామాబాద్, ఆదిలాబాద్, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నుండి సోమేశ్వరం, బిక్కవోలు, రామచంద్రపురం, గంగవరం, వివిధ గ్రామాల నుండి ఎనిమిది మందికి కాళ్లు చేతులు పెట్టించడం జరిగింది. వీరు వాళ్ళ గ్రామాలకు ఎంతో సంతోషంగా ప్రయాణించారు. జీవితంలో నడవలేను అనుకున్నవారికి నడిపించి సంతోషంగా వాళ్ళ గ్రామాలకు తిరిగి వెళ్లారు, ఇలా అనేక మందికి సేవలు చేసే అదృష్టం భగవంతుడు కల్పించినందుకు నాకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.

# ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. కమిషనర్ పోతురాజు





**గాయత్రి న్యూస్**
రాష్ట్ర ప్రభుత్వ పిలుపు మేరకు “స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర” లక్ష్యంగా పొన్నూరు పట్టణం జి బి సి రోడ్ లో మంగళవారం‘ఆపరేషన్ క్లీన్ స్వీప్’ పారిశుధ్య డ్రైవ్ కార్యక్రమాన్ని పొన్నూరు మున్సిపల్ కమిషనర్ పి పోతురాజు ప్రారంభించారు. బాపట్ల రోడ్డులో గల డాక్టర్ రాజారావు ఆసుపత్రి నుండి చైతన్య స్కూల్ వరకు ఉన్న కాలువల్లోని పూడికలను తీయు కార్యక్రమం నిర్వహించటం జరిగింది. కార్యక్రమంలో భాగంగా కమిషనర్ పోతురాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.స్థానిక ప్రజా ప్రతినిధులు స్వయంగా పాల్గొని కాలువలోని పూడికలను తొలగించారు.ప్రజా ప్రతినిధులు, మానవతా స్వచ్ఛ సేవా సంస్థ, వాకర్స్ అసోసియేషన్, రోటరీ క్లబ్ , లైన్స్ క్లబ్, స్వచ్ఛంద సేవా సంస్థలు, మహిళలు , పట్టణ ప్రజలు , మున్సిపల్, మెప్మా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు...

# నారాకోడూరు వద్ద రోడ్డు ప్రమాదం..

**గాయత్రి న్యూస్**
గుంటూరు జిల్లా,చేబ్రోలు మండలంలోని నారాకోడూరు రహదారిపై మంగళవారం ఈస్టర్ కారం మిల్లు సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. అప్పి ఆటో బైక్ను ఢీకొనడంతో నారాకోడూరుకు చెందిన తోట మహేశ్ తీవ్రంగా గాయపడ్డాడు. డ్యూటీకి వెళ్తున్న చేబ్రోలు పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ మహమ్మద్ జాని ప్రమాదాన్ని గమనించి తన వాహనం ఆపి బాధితుడికి తక్షణ ప్రథమ చికిత్స అందించి మానవత్వం చాటుకున్నారు. చేబ్రోలు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..



# ఇసుక మాఫియాకు అడ్డాగా నందిగామ బైపాస్..!

- రోడ్డు పక్కనే ఇసుక గుట్టలు కనిపించని అధికారుల కళ్లు...!
- ప్రజలకు కనిపిస్తున్న ఇసుక.. అధికారులకు ఎందుకు కనిపించడం లేదు...?




గాయత్రి న్యూస్
నందిగామ బైపాస్‌కు ఆనుకుని హనుమంతుపాలెం వెళ్లే మార్గంలో భారీ ఎత్తున అక్రమ ఇసుక డంపింగ్ జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది.రహదారి పక్కనే ఇసుక గుట్టలు పేరుకుపోతున్నా రెవెన్యూ, మైనింగ్, పోలీసు శాఖలు మౌనం వీడకపోవడం అనుమానాలకు దారితీస్తోంది,ప్రజలకు స్పష్టంగా కనిపిస్తున్న అక్రమ ఇసుక నిల్వలు అధికారులకు కనిపించకపోవడం వెనుక మర్మమేంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు,ఇసుక మాఫియా దందాకు అధికార యంత్రాంగం అండగా నిలుస్తోందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి,ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ ఇసుక డంపింగ్‌పై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# వేలంకలో విద్యుత్

## షార్ట్‌సర్క్యూట్‌తో గడ్డి వాము దగ్ధం

గాయత్రి న్యూస్
కిర్లంపూడి మండలం వేలంక గ్రామానికి చెందిన దోమాల కృష్ణజడ్జికి చెందిన గడ్డి వాము విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంగళవారం అగ్నికి ఆహుతైంది.ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో గడ్డి వాము పూర్తిగా దగ్ధమైంది.సమాచారం



అందుకున్న వెంటనే ఫైర్ ఇంజిన్ ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చింది.అయితే అప్పటికే గడ్డి వాము పూర్తిగా కాలిపోయి భారీ నష్టం జరిగినట్లు తెలుస్తోంది.స్థానికులు కూడా మంటలు ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది.ఈ ఘటనలో రైతుకు గణనీయమైన ఆర్థిక నష్టం వాటిల్లినట్లు గ్రామస్తులు తెలిపారు. సంబంధిత అధికారులు ఘటన స్థలాన్ని పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి బాధిత రైతుకు తగిన పరిహారం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ పై బూతు లెవల్ అధికారులకు శిక్షణ కార్యక్రమం

గాయత్రి న్యూస్
ఈ నెల 15వ తేదీ నుండి ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణపై బూత్ లెవెల్ అధికారులకు మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశపు హాలులో శిక్షణా కార్యక్రమం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమంలో ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి,మండల తహసిల్దార్,కూచిపూడి నెహ్రూ బాబు మాట్లాడుతూ 2002



ఓటర్ల జాబితా కి 2025 ఓటర్ల జాబితా కి అప్పటి జాబితాలో నమోదైన ఓటర్ల బంధువులను ఇప్పుడు గుర్తించి మ్యాపింగ్ చేయాలని, అదేవిధంగా చేర్పులు, తొలగింపులు,ఎన్.ఆర్ లు, సవరణలు చేపట్టి ఆరోగ్యకరమైన ఓటర్ల జాబితా తయారీ కొరకు అమృతలూరు మండల పరిధిలోని బిఎల్ఓ లకు,సూపర్వైజర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించి తగు సూచనలు జారీ చేశారు.కార్యక్రమంలో ఎంపీడీవో భవనం మారుతి శేషమాంబ, డిప్యూటీ తహసిల్దార్,రాజా రమేష్ మోహన్,డిప్యూటీ ఎంపీడీవో,జొన్నలగడ్డ వినయ్ బాబు,జి.ఎస్.డబ్ల్యూ.ఎస్, అధికారిణి,చదలవాడ ఉమాదేవి, మండల వ్యవసాయాధికారి,హేమంత్ భరత్ కుమార్,బిఎల్వోలు సూపర్వైజర్లు పాల్గొన్నారు.
11

# “కేత్ బచావో అభయాన్” “మన పొలాన్ని మనమే భూసారవంతం చేసుకోవాలి”

గాయత్రి న్యూస్
ఈరోజు మేడికొండూరు మండలంలోని విశదల గ్రామంలో మండల వ్యవసాయ అధికారిని కె పడత. లక్ష్మీ ఆధ్వర్యంలో కేత్ బచావో అభయాన్ ప్రోగ్రాంలో భాగంగా, ఉమ్మడి గుంటూరు జిల్లా ఆత్మ (ఏటీఎం ఏ)ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.వెంకటేశ్వరావు రైతు సోదరులను ఉద్దేశించి మాట్లాడుతూ మన పొలాన్ని మనమే బాగు చేసుకోవాలని, ముఖ్యంగా మన రైతు సోదరులందరూ కూడా రసాయనక ఎరువులని విచక్షనా రహితంగా వాడటం వలన భూములన్నీ కూడా సారవంతం కోల్పోయి,చౌడు బారి నిస్సారవంతమైనవి అని తెలియజేశారు,మరలా మనం పూర్వ పద్ధతులు పాటించి,మన భూముల్ని బాగు చేసుకోవాలంటే,పశువుల ఎరువు,పచ్చిరొట్ట విత్తనాలు చల్లుకొని భుసారాన్ని పెంచుకోవాలని తెలిపారు, అలాగే రసానికరువులు బదులుగా నానో యూరియా, నానో డిఏపి ఎరువుల్ని చల్లుకోవాలని మరియు బయో ఫెర్టిలైజర్స్ అయిన నీలి ఆకు పచ్చ నాచు,అజటోబాక్టరు,అజోస్పెరిల్లిమ్, పి.ఎస్.పి, కేఆర్ బి ఎరువులను పశువుల ఎరువుతో కలిపి దుక్కిలో వేసుకోవాలని తెలియజేశారు, మరియు లిక్విడ్ ఫెర్టిలైజర్స్ ను కూడా వాడుకొని రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవచ్చున్నని తెలియ చేశారు, ముఖ్యంగా బాస్వరం ఎరువుల్ని ఆకరి దుక్కులోనే వేసుకోవాలని, పై పాటుగా యూరియా ను పైరు మీద మూడు సార్లు వేసుకోవాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆత్మ డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి. శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులందరూ కూడా భూసార



పరీక్షలు చేయించుకొని భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడుకోవాలని తెలియజేశారు, పంటలలో ప్రధాన ఎరువులే కాకుండా సూక్ష్మ పోషక ఎరువులు అయిన కాల్షియమ్,మిగ్నెషియం,సల్ఫర్, జింక్, బోరాన్, ఐరన్ ఎరువులు కూడా వేసుకుని అధిక దిగుబడులు సాధించ వచ్చునని తెలిపారు, ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు గుంటూరు యన్.మోహన్ రావు మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో రైతు లందరకి కూడా ఏపీ ఏఐఎంఎస్ 2.0 ద్వారా ఎరువులు పంపిణీని, పంటల వారీగా, విస్తీర్ణం వారీగా, విడతల వారీగా యూరియా డిఏపి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు,ప్రతి ఒక్క రైతుకు కూడా ఎరువులు అందించడం జరుగుతుంది అని తెలిపారు, అలాగే సి సి ఆర్ సి కార్డ్స్ కౌలు కార్డ్స్ ఉన్న రైతులకి కూడా ఎరువులు ఇస్తామని తెలియజేశారు ఈ ఖరీఫ్ సీజన్లో ఎటువంటి ఎరువుల కొరత లేదని తెలియజేశారు, అలాగే ప్రతి ఒక్క రైతు సోదరులందరూ కూడా ఫార్మర్ యాప్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు సమస్త వ్యవసాయ సమాచారం ఈ ఫార్మర్ యాప్ లో ఉంటుందని తెలియజేశారు, ముఖ్యంగా ఈ ఫార్మర్ యాప్ లో పొలం వివరములు, పంటల వారీగా చీడ పీడల గురించి, వాతావరణ వివరములు, వ్యవసాయ యాంత్రికరణ గురించి




తెలుసుకోవచ్చునని తెలిపారు, మరియు ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారిని జనని మాట్లాడుతూ మిరప పంటలో తీసుకొనవలసినటువంటి జాగ్రత్తలు గురించి వివరించారు, రైతు సోదరులు నారు కొనేటపుడు జాగ్రత్తలు తీసుకోవాలని,షేడె నెట్ లో పెంచినటువంటి నారుని మాత్రమే వాడుకోవాలని, విత్తనముల కొన్న తర్వాత కొనుగోలు బిల్లుని పంట మొత్తం అయిపోయిన దాకా జాగ్రత్త పరుచు కోవాలని తెలియజేశారు, అలాగే సమగ్ర సస్య రక్షణ చర్యలు ద్వారా మిరప పంటలో తామర పురుగుల నివారించు కోవచ్చునని తెలిపారు,మండల వ్యవసాయ అధికారిణి కె. లక్ష్మి మాట్లాడుతూ రైతులు అందరూ విరివిగా పిఎండిఎస్ కిట్స్ మరియు పచ్చి రొట్టె ఎరువులు వేసుకోవాలని, వాటి వివరములు గురించి తెలియజేశారు, రైతులకు సబ్సిడీ మీద పచ్చి రొట్టె ఎరువులు, అలాగే పిఎండిఎస్ కిట్స్ ఖరీదు మీద ఇవ్వటం జరుగుతుందని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో రైతు సోదరులకు పచ్చ రొట్ట విత్తనాలు మరియు పిఎండి ఎస్ కిట్స్ సొసైటీ ప్రెసిడెంట్ గారైనటువంటి శ్రీ శివ ప్రసాద్ చేతుల మీదుగా రైతు సోదరులకు ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో వి హెచ్ఏ రాణి మరియు ఆదర్శ రైతులు గ్రామ రైతులు పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు,

# ఉచిత హోమియోపతి క్యాంపు నందు అన్నప్రసాద భోజనాల పంపిణీ

- శాశ్వత దాతలుగా బొగ్గవరపు శ్రీనివాసరావు ధర్మపత్ని రాజ్యలక్ష్మి



గాయత్రి న్యూస్
పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని శ్రీ కొత్త రామకోటయ్య తాతగారి బాలభాను విద్యాలయం నందుప్రతి నెల చివరి వారంలో ఉచిత హోమియోపతి మరియు మందులు పంపిణీ కార్యక్రమానికి విచ్చేసే కారంపూడి ప్రాంత ప్రజలు లకు శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో శాశ్వతదాతలుగా బొగ్గారపు శ్రీనివాసరావు ధర్మపత్ని రాజ్యలక్ష్మి కుమారులు రామకృష్ణ ప్రసాద్, వెంకట సిద్ధార్థ మరియు కుటుంబ సభ్యులు సహకారం అందించారు, బొగ్గవరపు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉచిత హోమియోపతి మందులకు వచ్చే ప్రజలకు నారాయణ సేవలో భాగంగా అన్నప్రసాద భోజనాలు పంపిణీ చేయడం తమకు ఎంతో సంతోషంగా ఉందని ఇటువంటి సేవా కార్యక్రమాలకు అందరూ సహాయ సహకారాలు అందించి ముందుకు నడిపించాలని కొనియాడారు, ఈ నారాయణ సేవా కార్యక్రమంలో ఉచిత హోమియోపతి నిర్వాహకులు శివానందం, అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, అన్న ప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, పల్లా పద్మ, చింతల శారద, వుటుకూరి వాణి, సూరేధనలక్ష్మి, చిన్ని అనంతలక్ష్మి, గుండా మహేశ్వరి, ఆతుకూరి అంజని, యక్కల రమాదేవి, బళ్లారి పార్వతి, మాడిశెట్టి పుష్పలత, సముద్రాల పద్మ, బచ్చు కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు

# అందరికీ ఆదర్శంగా కమ్మరి రాణి పుట్టినరోజు వేడుకలు

- అన్నా క్యాంటీన్ లో అన్నదానం నిర్వహణ



గాయత్రి న్యూస్
పలువురికి ఆదర్శంగా నిలిచిన కమ్మరి రాణి జన్మదిన వేడుకలు ఎన్టీఆర్ అన్న క్యాంటీన్‌లో పేదల మధ్య ఘనంగా జరిగాయి. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కమ్మరి రాణి జన్మదినం సందర్భంగా వందనా యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు పులి ప్రసాద్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.రాణి మాట్లాడుతూ, పుట్టినరోజున పేదలకు అన్నదానం చేయాలనే సంకల్పంతో 500 మందికి ఇక్కడ భోజనాలు ఏర్పాటు చేశాను. అందరి దీవెనలు నాపై ఉండాలి అని కోరారు.వందనా యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు పులి ప్రసాద్, రాణి భర్త కమ్మరి చంటిబాబు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అన్నదానం స్వీకరించిన పేదలు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలి, మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలి” అని మనసారా దీవించారు.హైలైట్ పాయింట్లు ఆదర్శం పుట్టినరోజును పేదల సేవకు అంకితం చేసిన కమ్మరి రాణి 500 మందికి అన్నదానం ఎన్టీఆర్ అన్న క్యాంటీన్‌లో భారీ భోజన ఏర్పాట్లు వందనా యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్‌లి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు పేదల దీవెనలు నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీస్సులు

# వెన్నుపోటు ప్రభుత్వం కి రెండు ఏళ్ళు

**– దర్శి ఎమ్మెల్యే ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు డాక్టర్. బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి.**

గాయత్రి న్యూస్

ఒంగోలు జిల్లా వైఎస్సార్ సీపీ పార్టీ కార్యాలయంలో వెన్నుపోటుకి రెండేళ్లు పోస్టర్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ..కూటమి వెన్నుపోటు ప్రభుత్వం రెండు ఏళ్ళు అయింది.అని చంద్ర భాబు నాయుడు.ఎన్నికల ముందు జగన్ మోహన్ రెడ్డి చాల మంచి పధకాలు చేసారు ఆ చేసిన పధకాలు కాకుండా ఇంకా కొత్త పధకాలు చాలా చేస్తాము, ముఖ్యముగా సూపర్ సిక్స్ ఇస్తాము అని చెప్పేసి అంతకు ముందు చంద్రబాబు నాయుడు వేరు, ఇప్పుడు వేరు అని చెప్పి ప్రజలను నానా రకాలుగా మబ్య పెట్టి నేను చంద్ర బాబు నాయుడును మారాను మరియొక్క సారి నాకు అవకాశం ఇవ్వమని చెప్పి రాష్ట్ర ప్రజలు అందరిని మోసం చేసి ఎన్నికలు అయినాక చంద్ర బాబు నాయుడు పోట్లు పొడుస్తూనే ఉన్నారు. చంద్రబాబు నాయుడు కి పోట్లు ఏమి కొత్త కాదు వాళ్ళ మామని పొడిచారు ఇప్పుడు ఈ రాష్ట్ర ప్రజలను మళ్ళా పొడుస్తున్నారు.అయ్యా చంద్రబాబు నాయుడు ఎన్నికలప్పుడు సూపర్ సిక్స్ పథకాలు ఇస్తాము అని చెప్పి రాష్ట్రములో మహిళలందరికీ 18 సంవత్సరములు దాటిని ప్రతి ఒక్కరికీ ఆడబిడ్డ నిధి ఇస్తాను అని చెప్పేసి, ప్రతి మహిళకు నెలకు ఒక్కొక్కరికి 1500 ఇస్తాము అని చెప్పి ఇప్పుడు 18 సంవత్సరములు దాటిని ఏ ఒక్క మహిళకు అయిన 1500 ఇచ్చారా? లేదా? ఇంతవరకు ఒక్కరికి కూడా ఇవ్వలా.రాష్ట్రం లో 20 లక్షల పైన ఉద్యోగాలు ఇస్తాము అని చెప్పేసి నిరుద్యోగుల అందరిని మభ్య పెట్టి బాబు వస్తే జాబు గ్యారెంటీ అని చెప్పిన మీరు ఎన్నికలు ముందు మాటలు చెప్పి ఎన్నికలు అయినాక ఈ రాష్ట్రములో ఉన్న నిరుద్యోగులన్దరిని వెన్నుపోటు పొడిచినది వాస్తవమా ? కాదా? ఉద్యోగాలు ఇవ్వకపోతే నిరుద్యోగ భ్రుతి కల్పిస్తావు అని చెప్పావు నిరుద్యోగ భ్రుతి 3000 చేల్లిస్తాను అన్నారు ఇంతవరకు ఒక్కరికి అయిన నిరుద్యోగ భ్రుతి ఇచ్చావా. ఉద్యోగం కల్పించలేదు,నిరుద్యోగ భ్రుతి కల్పించలేదు.ఎన్నికలు ముందు మాట చెప్పి ఎన్నికలు అయినాక మీరేమో ఎన్నికలు అయినాక సూపర్ సిక్స్, సూపర్ హిట్ అని ప్రతి గ్రామములో చెప్పుకుంటూ మీటింగ్ లు పెట్టేసుకుంటూ డాన్సులు వేసుకుంటూ పేపర్ పబ్లికేషన్లు ఇచ్చుకున్నారు సూపర్ సిక్స్ లో భాగము అయిన మహిళా ఉచిత బస్సు పధకానికి తూట్లు పొడుస్తున్నారు. ఈ రాష్ట్రం లో ఉన్న ఆర్టీసీ డిపో లను అన్నింటిని ప్రైవేటు పరం చేస్తున్నారు. ప్రతి సంవత్సరానికి 3 గ్యాస్ సిలెండర్లు ఇస్తాము అన్నారు, మొదటి సంవత్సరం ఏమి ఇవ్వలేదు. రెండో సంవత్సరం ఒకటో రెండో ఇచ్చి సరిపెట్టారు అదేవిధంగా రైతులు అందరికి అన్నదాత సుఖీభవ కింద సెంట్రల్ గవర్నమెంట్ తో కలిపి 20 వేల రూపాయలు ఇస్తాము అని చెప్పి వాళ్ళని మోసం చేసారు. మొదటి సంవత్సరం ఏమి ఇవ్వలేదు అంటే బాబు గారు ఎవ్వరిని వదలడం లేదు ఆరోగ్యశ్రీ నెట్వర్కఆస్పత్రులు 3 లక్షల ఐదు వేల కోట్లు బకాయిలు ఉంటె వాటిని ఇవ్వకుండా వన్ టైం సెటిల్మెంట్ ద్వారా,హాస్పటల్ యాజమాన్యములను బెదిరించి బిల్లులు చెల్లిస్తున్నారు. ఈ రాష్ట్రంలో17 మెడికల్ కాలేజీ లు తీసుకు వస్తే కొన్ని ఓపెన్ అయినాయి కొన్ని ఓపెన్ కాలా మిగిలిన వాటికి డబ్బులు లేవని పక్కన పెట్టేసారు.ఇంతవరకు ఒక్క హాస్పిటల్ కు కూడా టెండరు వెయ్యలేదు, అందువల్ల ఈ



రాష్ట్రం లో మహిళలు కాని బడుగు బలహీన వర్గాలను కాని పేదలను కాని వెన్నుపోటు పొడిచే పనిలోనే ఉన్నారుఅదేవిధంగా రైతులు అందరికి జగన్ ప్రభుత్వము ఉన్నప్పుడు ఫ్రీ ఇన్సూరెన్స్ ఉంది ఇప్పుడు రైతులే కట్టుకుంటున్నారు.ముంతాతుఫానుకు లక్షలు ఎకరాలు నాశనం అయితే వారికి నష్ట పరిహారం చెల్లించిన పరిస్థితి లేదు.సబ్సిడీ ఇవ్వలేదు రైతులు పండిచిన పంటకు గిట్టుబాటు ధరలు లేవు ఈ రాష్ట్రములో చంద్ర బాబు నాయుడు కి ఓట్లు వేసి మొసపోయాము అని ఈ రాష్ట్ర ప్రజలు ఈ ప్రభుత్వము మాకు వద్దు,గడప గడప కి ప్రతి పథకం అందించిన ఘనత మన వై.యస్. జగన్మోహన్ రెడ్డి ది. మళ్ళీ జగన్మోహన్ రెడ్డి.ప్రభుత్వంరావాలని ఈ రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారు.చంద్ర బాబు నాయుడు వెన్నుపోటు పాలనకు 2 ఏళ్ళు పూర్తి అయిన సందర్భంగా ప్రజలకు వెన్నుపోటు పొడిచారు కాబట్టి జూన్ 4వ తేదీన రాష్ట్ర వ్యాప్తముగా అన్ని మండల కేంద్రములలో నిరసన కార్యక్రమాములు చేపడుతాము అని, జూన్ 8,9 తారీకులలో నియోజకవర్గ కేంద్రములలో సమావేశములు ఏర్పాటు చేస్తున్నామని, జూన్ 12 న నియోజకవర్గ కేంద్రములలో భారీ ర్యాలీలు జరుగుతాయి.అని కావున వైయస్సార్సీపి.కార్యకర్తలు నాయకులు.ప్రజలు.మేధావులు అందరు పాల్గొని ఈ కార్యక్రమములను విజయవంతం చేయాలని తెలిపారు.

# స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు కాకినాడలో శానిటేషన్‌పై ప్రత్యేక కార్యాచరణ

**– అధికారులు, సిబ్బందితో కమిషనర్ సత్యనారాయణ సమీక్ష**

గాయత్రి న్యూస్

నగర పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరచడం, స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమ లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేయడం లక్ష్యంగా కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్ అధ్యక్షతన శానిటేషన్ అధికారులు, సూపర్వైజర్లు, శానిటేషన్ సెక్రటరీలు, నోడల్ అధికారులతో మంగళవారం కాకినాడ స్మార్ట్ సిటీ సమావేశం హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పాల్గొన్న కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ నగరంలోని ప్రతి డివిజన్, ప్రతి వీధిలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నగరంలో గుర్తించిన ప్రధాన చెత్త సేకరణ ప్రాంతాలను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ, చెత్త తొలగింపు చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.అందుబాటులో ఉన్న వాహనాలు, సిబ్బందిని సమర్థవంతంగా వినియోగించి పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరాయంగా నిర్వహించాలని సూచించారు. ప్రాంతాల వారీగా రూట్ మ్యాప్ రూపొందించి, కార్యాచరణ ప్రణాళిక ప్రకారం పనులను అమలు చేయడంతో పాటు నిరంతర మానిటరింగ్ చేపట్టాలని పేర్కొన్నారు.సిటిజన్ ఫీడ్‌బ్యాక్ సేకరణలో కూడా మెరుగైన ఫలితాలు సాధించాలని కమిషనర్ ఆదేశించారు. ప్రజలకు అందిస్తున్న సేవలపై సానుకూల స్పందన పొందేందుకు శానిటేషన్ సిబ్బంది, సెక్రటరీలు క్షేత్రస్థాయిలో మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు. ప్రతి సెక్రటరీ తమ పరిధిలోని ప్రజలతో నేరుగా మమేకమై ఫీడ్‌బ్యాక్ నమోదు చేయించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఉదయం వేళల్లోనే అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశుభ్రత పనులను పర్యవేక్షించాలని, వీధులు, కాలువలు, బహిరంగ ప్రదేశాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. శానిటేషన్ నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం కనిపించినా సంబంధిత అధికారులపై బాధ్యత నిర్ధారించి



చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నగరాన్ని పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి అధికారి, ఉద్యోగి సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమ లక్ష్యాలకు అనుగుణంగా కాకినాడను ఆదర్శ నగరంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని సూచించారు. ఈ సమావేశంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వి చరణ్,శానిటేషన్ సూపర్వైజర్లు ,శానిటేషన్ ఇన్స్పెక్టర్లు ,సచివాలయ శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బానిస కార్మిక వ్యవస్థ నిర్మూలన చట్టం పై అవగాహన కార్యక్రమం

గాయత్రి న్యూస్

శ్రీ సత్యసాయి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బానిస కార్మిక వ్యవస్థ నిర్మూలన చట్టం-1976పై జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఎస్. సతీశ్ కుమార్ (ఐపీఎస్) మాట్లాడుతూ వెట్టి చాకిరీ, మానవ అక్రమ రవాణా, బాల కార్మిక వ్యవస్థ వంటి సామాజిక దురాచారాల నిర్మూలనకు అన్ని శాఖల సమన్వయం అవసరమని తెలిపారు.బాధితులకు రక్షణ, న్యాయం, పునరావాసం కల్పించేందుకు పోలీసు శాఖ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. అలాగే మహిళలు, పిల్లలకు సంబంధించిన కేసుల విచారణలో చట్టబద్ధ విధానాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులకు సూచించారు.మానవ అక్రమ రవాణా, వెట్టి చాకిరీ కేసుల దర్యాప్తు, చట్టాలు మరియు నిబంధనలపై పోలీసు అధికారులకు ప్రత్యేక అవగాహన కల్పించారు.




# నేడు విద్యుత్ సరఫరా కు అంతరాయం

**– విద్యుత్ వినియోగదారులు సహకరించాలి**
**– ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉదయ భాస్కర్**

గాయత్రి న్యూస్

ది 03-06-2026 బుధవారం మధ్యాహ్నం 2గం"ల నుండి సాయంత్రం 5 గం " వరకు ఏ పి ట్రాన్స్కో గొల్లపాలెం పరిధి లో గల 132 కేవీ లైన్ల మరమత్తుల భాగంగా 1.కాజులూరు మండలం 2.కరప మండలం 3.తాళ్లరేవు మండలం మరియు 4.పెదపూడి మండలం లో గల సంపర సబ్ స్టేషన్ పరిధి లో గల గ్రామములకు , ఇండస్ట్రియల్ మరియు ఆక్వా సర్వీసులకు అవసరమునుబట్టి అత్యవరస పరిస్థితిలో సరఫరా నిలిపివేయిదురు. కావున విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించవలసిందిగా ఎలక్ట్రీకల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ ఉదయ భాస్కర్ కోరుతున్నారు.

# మండల గ్రామాల్లో పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు పంపిణీ



గాయత్రి న్యూస్

బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం అమృతలూరు మండలంలోని ప్రాథమిక,జెడ్పీ ఉన్నత పాఠశాలలకు ప్రభుత్వ ఆదేశానుసారంగా ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు పాఠ్యపుస్తకాలు,యూనిఫాంను పంపిణీ చేశారు.మంగళవారం అమృతలూరు జెడ్పీ హైస్కూల్ స్టాక్ పాయింట్ వద్ద ఈ కార్యక్రమం జరిగింది.ఎంఈవో - 2 కనపాల రమేష్ బాబు ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల నుంచి వచ్చిన హెచ్.ఎం,లకు పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ,రమేష్ బాబు మాట్లాడుతూ ఒకటో తరగతి నుంచి 8వ తరగతి వరకు కొత్త పుస్తకాలు రావడం 9,10 తరగతులకు సంబంధించి యధావిధి గానే సిలబస్ కొనసాగించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎం.ఐ.ఎస్, కోఆర్డినేటర్ జి.అనిత, సీ.ఆర్.ఎం.టీ,లు ఎం. ప్రసాదరావు,కే.భాస్కరరావు, పీ.టీ.ఐ,జి.అరుణ,ఎం.రామ లింగేశ్వరరావు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఇద్దరిని పరామర్శించిన మురళీ కృష్ణంరాజు

గాయత్రి న్యూస్



శంఖవరం మండలం శృంగవరం గ్రామానికి చెందిన యలమంచిలి సత్యవేణి,అలాగే ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన జువ్వల శ్రీను కుమార్తె జ్యోతి శ్రావణి ఇటీవల రోడ్డు ప్రమాదాల్లో గాయపడి కాకినాడ సూర్య గ్లోబల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,నరసాపురం పార్లమెంటు పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణంరాజు ఆసుపత్రికి వెళ్లి ఇద్దరినీ పరామర్శించారు.వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.మెరుగైన వైద్యం అందించేందుకు డాక్టర్లతో మాట్లాడి అవసరమైన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో నల్ల వెంకటేష్,జువ్వల రాజా తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బత్తల వారి బర్త్డే వేడుకల్లో పాల్గొన్న పూల శ్రీనివాస్ రెడ్డి

గాయత్రి న్యూస్



రాయదుర్గం పరిశీలకులు డా.బత్తల హరిప్రసాద్ స్వగృహం నందు బత్తల లిఖిత్ ప్రసాద్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాస రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాంద్ భాషా, స్టేట్ ఆర్గనైజింగ్ యాక్టివిటీ సెక్రటరీ వజ్ర భాస్కర్ రెడ్డి, లింగాల లోకేశ్వర్ రెడ్డి మరియు నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ పై టీడీపీ కేంద్ర కార్యాలయంలో వర్క్ షాప్ లో పాల్గొన్న డాక్టర్.గొట్టిపాటి లక్ష్మి

గాయత్రి న్యూస్





మంగళవారం మంగళగిరి లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.అధ్యక్షతన ఏర్పాటు చేసిన "ఎస్ఐఆర్ - స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్" వర్క్ షాప్ లో పాల్గొన్న దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ.ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి. మరియు ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐఆర్ వర్క్‌షాప్ శిక్షణ కార్యక్రమానికి మంత్రులు,ఎమ్మెల్యేలు.ఎంపీలు, జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు మరియు జోనల్ కోఆర్డినేటర్లు హాజరయ్యారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

- ప్రమాదవశాత్తు మృతి చెందిన కోటా ప్రసాద్ 35

గాయత్రి న్యూస్



చేపల వేట కెళ్లి విద్యుత్ షాక్ గురై ఓ దివ్యాంగుడు మృతి చెందిన సంఘటన మండలంలోని రెంటాల గ్రామంలో మంగళవారం జరిగింది. వివరాలిలా వున్నాయి. కోటా ప్రసాద్ (35) అనే దివ్యాంగుడు గ్రామ సమీపంలోని నక్కల వాగులో చేపల వేటకెళ్లి ఒక సారి చేపలు పట్టాడు. రెండోసారి మళ్లీ వాగులో దిగిన సమయంలో విద్యుత్ షాక్ తో ప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య కృప ఇద్దరు సంతానం. ఘటనా స్థలాన్ని విద్యుత్ ఏఈ మస్తాన్ వలి సందర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

## అత్తపై అల్లుడు రాడ్లతో దాడి ఇంట్లో తాళాలు వేసుకుని దాక్కున్న అల్లుడు



గాయత్రి న్యూస్

కురిచేడు మండలం కల్లూరు గ్రామంలో కుటుంబ కలహాలు తీవ్ర రూపం దాల్చాయి.అత్తపై అల్లుడు ఇనుప రాడ్లతో దాడి చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. కూతురిని కాపురానికి పంపడం లేదని వినుకొండ సమీపంలో అత్తపై అల్లుడు దాడి చేసి ఇంటి వద్దకు తెచ్చి వదిలి వెళ్ళినట్టు ఎస్సైశివ. తెలిపారు కుటుంబ కలహాలతో ఆగ్రహానికి గురైన అల్లుడు రాడ్లతో అత్తపై దాడి చేయడంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. దాడిలో బాధితురాలి కి రెండు కాళ్లు విరిగాయి స్థానికులు వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం దర్శి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఘటన అనంతరం గ్రామస్థుల ఆగ్రహానికి భయపడి అల్లుడు తన ఇంట్లోనే తాళాలు వేసుకుని దాక్కున్నట్లు స్థానికులు తెలిపారు  ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకొని కేసు నమోదు చేసినట్టు కురిచేడు ఎస్సై ఎం. శివ.తెలిపారు.

# మండలాల స్థాయిలో పెండింగ్లో ఉన్న పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

- జడ్పీ చైర్ పర్సన్ కత్తెర . హేని క్రిస్టిన వెళ్ళడి







గాయత్రి న్యూస్

ఆయా మండలాల్లో పెండింగులో ఉన్న పనులను వెంటనే పూర్తి చేసి అభివృద్ధికి బాటలు వేయాలని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా కోరారు. గుంటూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉమ్మడి గుంటూరు జిల్లాల పరిపాలన అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు 15 ఫైనాన్స్ క్రింద కేటాయించిన పనులను పూర్తి చేయాలని ఆమె కోరారు. ఇంకా కొన్ని పనులు పెండింగ్లో ఉన్నందున వాటిని పూర్తి చేయాలి అన్నారు .సీఈవో వీర్ల జ్యోతిబసు మాట్లాడుతూ పలు పనులు పెండింగ్లో ఉన్నాయని వెల్లడించారు. వాటిని పూర్తి చేయకుంటే నిధులు వెనక్కి వెళతాయని హెచ్చరించారు. కోటికి పైగా పనులు పెండింగ్లో ఉన్న మండలాల వివరాలను ఆయన వెల్లడించారు. పెదకాకాని బాపట్ల, చుండూరు కర్లపాలెం పొన్నూరు వేమూరు, చెరుకుపల్లి,రేపల్లె,నిజాంపట్నం,నూజెండ్ల,ఎడ్లపాడు, దుగ్గిరాల,భట్టిప్రోలు, తాడికొండ, నరసరావుపేట, మంగళగిరి, పీవీ పాలెం,ఫిరంగిపురం, మండలాల్లో కోటి రూపాయలకు పైగా పనులు పెండింగ్లో ఉన్నాయని వాటిని పూర్తి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో సిహెచ్ కృష్ణ, అకౌంట్ ఆఫీసర్ పుల్లగూర శామ్యూల్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నెహ్రూ చేతుల మీదుగా ఏకలవ్యుడి విగ్రహావిష్కరణ

- ఆత్మవిశ్వాసానికి, గురుభక్తికి ప్రతీకగా నిలిచిన మహోన్నత వ్యక్తి... ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





గాయత్రి న్యూస్

ఎరుకుల ఏకలవ్య సంఘం ఆధ్వర్యంలో గోకవరం గ్రామంలో సోమవారం సాయంత్రం ఏకలవ్య విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, జగ్గంపేట శాసనసభ్యుడు జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆల్ ఇండియా ఎరుకుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు పరిగి ప్రభాకర్ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఏకలవ్యుడు కేవలం ఒక పాత్ర కాదని అతడు సంకల్పానికి, స్వయం కృషికి, అంకితభావానికి నిలువెత్తు నిదర్శనం. గురువు దొరక్కపోయినా మట్టి బొమ్మను గురువుగా చేసుకొని విలువిద్యలో అగ్రగణ్యుడిగా ఎదిగిన అతని కథ ప్రతి యువతకు స్ఫూర్తి అని ఎమ్మెల్యే అన్నారు. బొటనవేలు అడిగితే ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా గురుదక్షిణగా సమర్పించిన ఏకలవ్యుడి త్యాగం, గురుభక్తి పరాకాష్ఠ. నేటి తరానికి అదే నిబద్ధత కావాలని ఆయన అన్నారు. అవకాశం లేదని కుంగిపోకు. అవకాశాన్ని నువ్వే సృష్టించుకో అని ఏకలవ్యుడి జీవితం చెబుతోంది. కులం, పేదరికం ఏదీ అతని ప్రతిభను ఆపలేకపోయాయి. ఈ విగ్రహం గోకవరం గడ్డపై నిలిచినంత కాలం ఆ స్ఫూర్తి మనందరిలో రగులుతూనే ఉంటుందన్నారు. ఎరుకుల సమాజం అభ్యున్నతికి, విద్య-ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఏకలవ్యుడి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మన బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, సూరంపాలెం ప్రాజెక్ట్ చైర్మన్ ఉంగరాల రాము, సొసైటి చైర్మన్ గాజింగం సత్తిబాబు,దాసరి తమ్మన్న దొర, మండల కన్వీనర్ పిల్లా చంటిబాబు, మండల ప్రధాన కార్యదర్శి గునిపే భరత్, ఆచంట రాజు, మండిగ గంగాధర్ , గళ్ళ రాము,ఎరుకుల సంఘ పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఏకలవ్యుడి విగ్రహం యువతలో ఆత్మవిశ్వాసాన్ని, లక్ష్య సాధన పట్టుదలను పెంచుతుందని వక్తలు ఆకాంక్షించారు.

# తెలుగుదేశం పార్టీ కి,ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కి ధన్యవాదాలు తెలియజేసిన.

- మైనార్టీ సోదరుడు అబ్దుల్ జబ్బార్



గాయత్రి న్యూస్

షేక్ షఫీ కుటుంబానికి లంక లితీష్ చొరవతో ఆర్థిక లబ్ధి ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం మైలవరం గ్రామంలోని మైనార్టీ సోదరుడు షేక్ షఫీ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించాడు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మైలవరం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 100రూపాయల సభ్యత్వం చెల్లించి సభ్యత్వకార్డు పొందియున్నాడు. మరణానంతరం మైలవరం నియోజవర్గం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కి లంక లితీష్ చొరవ తీసుకొని తెలియజేయగా ఎమ్మెల్యే నెలరోజులలో షఫీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ప్రమాద బీమా సొమ్ము అక్షరాలా ఐదు లక్షల రూపాయలు కుమారుడు అయ్యినా అబ్దుల్ జబ్బార్ కు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా షఫీ కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీకి ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి , మంత్రివర్యులు నారా లోకేష్ కి, మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కి, మరియు అన్ని విషయాల్లో మాకు తోడుగా వెన్నంటి ఉంటున్న మైలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

2

# పవన్ కళ్యాణ్ ఆశయాలతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న తుమ్మలపల్లి రమేష్

- డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా 500 మందికి అన్నదానం



గాయత్రి న్యూస్

జగ్గంపేట పట్టణంలోని పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహించారు.ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ, సమాజంలోని నిరుపేదలకు సేవ చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు, సేవా స్ఫూర్తితో ప్రతి మంగళవారం డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా అన్నదాన కార్యక్రమాన్ని నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సుమారు 500 మందికి భోజనం అందజేశారు. అనంతరం తుమ్మలపల్లి రమేష్ స్వయంగా భోజనం వడ్డించి ప్రజలతో మమేకమయ్యారు.ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు, గాది నాగరాజు, పులి ప్రసాద్, టాటా శ్రీను, డ్రిల్ మాస్టారు, కొలమూరు బుజ్జి, గోకేడ పండు జనసేన నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మత్తుకు దూరంగా ఉండండి భవిష్యత్తును కాపాడుకోండి

**- గంజాయి నిర్మూలనకు తిరుపతి జిల్లా పోలీసుల ప్రత్యేక కార్యాచరణ**

గాయత్రి న్యూస్

జిల్లా వ్యాప్తంగా మెగా గంజాయి టెస్టింగ్" కార్యక్రమాల నిర్వహణ నిర్వహించారు గంజాయి వినియోగదారులను గుర్తించి కౌన్సిలింగ్ ద్వారా మార్పుకు చర్యలు.చేపట్టుటకు మరియు యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కల్పించుటకు పోలీసులు డ్రగ్స్ ఫ్రీ తిరుపతి జిల్లా" లక్ష్యంతో నిరంతర చర్యలు.చేపట్టుతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఐపిఎస్ ఆదేశాల మేరకు, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్. పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీస్ శాఖ విస్తృత చర్యలు చేపడుతోంది. యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడటం, సమాజాన్ని మత్తు రహితంగా తీర్చిదిద్దడం లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా తిరుపతి జిల్లా పరిధిలోని ప్రతి సబ్ డివిజన్‌లో సంబంధిత డీఎస్పీల ఆధ్వర్యంలో "మెగా గంజాయి టెస్టింగ్" కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. అనుమానిత ప్రాంతాలు, పరిశ్రమలు, కార్మికుల సమూహాలు మరియు ఇతర గుర్తించిన ప్రదేశాలలో గంజాయి పరీక్షలు నిర్వహిస్తూ, మత్తు పదార్థాల వినియోగాన్ని గుర్తించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. గంజాయి పరీక్షల్లో పాజిటివ్‌గా గుర్తించిన వ్యక్తులకు కేవలం చట్టపరమైన చర్యలకే పరిమితం కాకుండా, వారి జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతో కౌన్సిలింగ్ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. మత్తు పదార్థాల వల్ల కలిగే ఆరోగ్య, కుటుంబ, ఆర్థిక మరియు సామాజిక దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తూ వారిని సన్మార్గంలోకి తీసుకురావడానికి పోలీసులు కృషి చేస్తున్నారు.ఈ నేపథ్యంలో నేడు శ్రీకాళహస్తి సబ్ డివిజన్ పరిధిలో, డీఎస్పీ పర్యవేక్షణలో, తొట్టంబేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని కజారియా ఫ్యాక్టరీ మరియు వి-ఫార్మ్ పరిశ్రమల కార్మికులకు మెగా గంజాయి టెస్టింగ్ కార్యక్రమం నిర్వహించబడింది. ఎస్ఐలు, పోలీసు సిబ్బంది సమక్షంలో కార్మికులకు పరీక్షలు నిర్వహించారు. మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రజలు, యువత, విద్యాసంస్థలు, పరిశ్రమల యాజమాన్యాలు మరియు తల్లిదండ్రులు పోలీస్ శాఖకు సహకరించాలని తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., విజ్ఞప్తి చేశారు. "మత్తుకు దూరంగా ఉండండి భవిష్యత్తును కాపాడుకోండి" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల వినియోగం వ్యక్తి ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా





కుటుంబ వ్యవస్థను, సమాజ శాంతి భద్రతలను కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్య, ఉపాధి మరియు వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలి. గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల నిర్మూలనకు తిరుపతి జిల్లా పోలీస్ శాఖ కట్టుబడి ఉంది. మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్లు 1972 (ఈగల్) లేదా 112 పోలీసులకు తెలియజేసి ప్రజలు సహకరించాలి. ప్రజల భాగస్వామ్యంతోనే 'డ్రగ్స్ ఫ్రీ తిరుపతి జిల్లా' లక్ష్యాన్ని విజయవంతంగా సాధించగలమని తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., పేర్కొన్నారు.

# ఎఫ్ఎల్ఎన్ డీఆర్పీల ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం విజయవంతం

**- ఉపాధ్యాయులు అంకితభావంతో నిపుణ్ భారత్ లక్ష్యాలను సాధించాలి-- ఆర్జేడీ లింగేశ్వర్ రెడ్డి.**

గాయత్రి న్యూస్

ప్రకాశం జిల్లా ఒంగోలు రామచంద్ర మిషన్‌లో నిర్వహించిన ఎఫ్ఎల్ఎన్ ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ.డీఆర్పీల ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ శిక్షణా కార్యక్రమాన్ని గుంటూరు రీజినల్ జాయింట్ డైరెక్టర్ (ఆర్జేడీ) లింగేశ్వర్ రెడ్డి, మార్కాపురం జిల్లా విద్యాశాఖ అధికారి సామా సుబ్బారావు సందర్శించి శిక్షణ పొందుతున్న డీఆర్పీలతో ముచ్చటించి విలువైన సూచనలు అందించారు.ఈ సందర్భంగా ఆర్జేడీ లింగేశ్వర్ రెడ్డి.మాట్లాడుతూ.నిపుణ్ భారత్ లక్ష్యాల సాధనలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు చదవడం.రాయడం.గణిత నైపుణ్యాలను సమర్థవంతంగా అభివృద్ధి చేయాలని సూచించారు. విద్యార్థుల అభ్యాసాన్ని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం అన్ని విధాలా అవసరమైన వసతులు, సౌకర్యాలు కల్పిస్తోందని





తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం డీఈఓ సామా సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థి కేంద్రిత విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. డిజిటల్ పరికరాల వినియోగంతో బోధనను మరింత అర్థవంతంగా చేయాలని, తమ జ్ఞానం మరియు నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఎక్కువ పుస్తకాలు చదవడంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు.ఈ ఐదు రోజుల శిక్షణలో అనుభవజ్ఞులైన కేఆర్పీలు తెలుగు.ఆంగ్లం.గణితం.జాతీయ విద్యా విధానం-2020 ఎన్ఈపీ-2020.టీఏఆర్ఎల్. దీక్ష మిస్ కాన్సెప్ట్స్.కరిక్యులర్ గోల్స్ అండ్ కంపిటెన్సీస్ వంటి అంశాలపై డీఆర్పీలకు సమగ్ర శిక్షణ అందించారు.శిక్షణా కాలంలో ప్రకాశం జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి. రేణుక. సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ దాసరి అనిల్ కుమార్ హాజరై శిక్షణార్థులకు విలువైన సూచనలు అందించారు అని నిర్వాహకులు తెలిపారు.ఈ నెల 4వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నియోజకవర్గ స్థాయిలో ఉపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఏఎంఓ నాగేంద్ర నాయక్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఒంగోలు మండల విద్యాశాఖ అధికారి కిషోర్ కుమార్.శిక్షణ పరిశీలకురాలు సౌజన్య.కేఆర్పీలు అగ్రిబోయిన రాంబాబు.అంబటి బ్రహ్మయ్య. రాజేష్.వీరభద్రం.ప్రకాశం.మార్కాపురం జిల్లాల డి ఆర్ పి లు పాల్గొన్నారు.

# రెవిన్యూ సమస్యల పరిష్కార పురోగతిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ పి రాజాబాబు.

గాయత్రి న్యూస్

ఒంగోలు.వచ్చే ఏడాది మార్చి నాటికి రెవెన్యూ సమస్యల రహిత ప్రకాశం జిల్లా ఆవిష్కరణే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్.పి.రాజాబాబు చెప్పారు. మంగళవారం ప్రకాశం భవనంలో ఒంగోలు డివిజన్ స్థాయి రెవెన్యూ సదస్సు జరిగింది. జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారితో కలిసి జిల్లాలోని రెవెన్యూ సమస్యల పరిష్కార పురోగతిపై ఆయన సమీక్షించారు. ఈ సమస్యలను సకాలంలో సహేతుకంగా పరిష్కరించి ప్రభుత్వం పట్ల ప్రజల్లో సానుకూల అభిప్రాయం పెరిగేలా క్షేత్రస్థాయిలో పనిచేయాలని రెవిన్యూ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.గ్రామస్థాయిలో రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసం వస్తున్న ప్రజల పట్ల వీఆర్వోల ప్రవర్తన దురుసుగా ఉంటే సహించబోనని ఆయన హెచ్చరించారు. సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రజలతో వ్యవహరించే విధానం కూడా



మర్యాదపూర్వకంగా ఉండాలన్నారు. భూ ఆక్రమణలపై ఉదాసీనంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ స్పష్టం చేశారు. రెవెన్యూకి సంబంధించిన ' మీకోసం ' అర్జీల పట్ల వీఆర్వోలు వ్యవహరిస్తున్న తీరును తహసిల్దార్లు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని ఆయన చెప్పారు.మ్యుటేషన్లు, కుల, మరణ, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను జాప్యం లేకుండా మంజూరు చేయాలన్నారు. రీసర్వే, పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో వచ్చే నెలకు గణనీయమైన పురోగతి ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆర్డీవో స్థాయిలో నెలకు రెండుసార్లు, తహసిల్దార్ స్థాయిలో వారానికి ఒకసారి ఈ విధమైన రెవిన్యూ సదస్సును నిర్వహించి క్షేత్రస్థాయి సమస్యల పరిష్కార పురోగతిపై సమీక్షించాలని ఆదేశించారు. నిరంతర పర్యవేక్షణ ద్వారా రెవిన్యూ సమస్యలను సత్వరం పరిష్కరించాలన్నారు. క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే తనతో పాటు కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని ఆమె చెప్పారు. నిషేధిత 22( ఏ ) భూములు, జీరో ఖాతాలు, ఇతర రెవెన్యూ అంశాలపైనా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సమీక్షించి మార్గ నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఇన్చార్జి డీ.ఆర్.వో. మాధురి, ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

# వ్యాధిగ్రస్తులకు, వృద్ధులకు, ప్రతినెల బియ్యం, నిత్యావసర వస్తువులు,

**- ఫుడ్ పాకెట్స్, బట్టలు ట్రస్ట్ తరుపున ఇంటివద్దకే అందజేత**



గాయత్రి న్యూస్

మదర్ థెరీసా ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బయటకు రాలేని వివిధ రకాల వ్యాధిగ్రస్తులకు, వృద్ధులకు, ప్రతినెల బియ్యం, నిత్యావసర వస్తువులు,ఫుడ్ పాకెట్స్,మరియు బట్టలు ట్రస్ట్ తరుపున ఇంటివద్దకే అందజేత చిన వయస్సు లోనే ఒక కిడ్నీ తీసేసి, ఉన్న ఒక్క కిడ్నీతో డయాల్సిస్ తో ఇబ్బంది పడుతున్న మాదల గీతకు అడిగిన వెంటనే ఆపదలో వారి కుటుంబానికి గత రెండు సంవత్సరాల నుండి ప్రతి నెల నిత్యావసర వస్తువులు,బియ్యం, మందులు,బట్టలు ఇంటి వద్దకే పంపిస్తున్న మదర్ థెరీసా ట్రస్ట్ అధ్యక్షురాలు కోయసుధ ఈ సందర్భంగా ఎపి ప్రభుత్వం అందిస్తున్నవివిధ సంక్షేమ పథకాలలో భాగంగా ప్రభుత్వం అందించే కిడ్నీ పెన్షన్ ప్రతినెల 10,000 రావడం సంతోషకరమని, ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వానికి,సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు

# రైతులకు సబ్సిడీ కింద పిల్లి పెసర విత్తనాలు పంపిణీ చేసిన

**- దొండపాటి విజయ్ కుమార్**



గాయత్రి న్యూస్

మైలవరం మండల కీర్తిరాయునిగూడెం గ్రామంలోని వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద రైతులకు సబ్సిడీ కింద పిల్లి పెసర విత్తనాలను మండల వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లైవ్ స్టాక్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ దొండపాటి విజయ్ కుమార్ అందజేశారు, అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర రైతులకు విత్తనాలు, ఎరువులు ఆలస్యం లేకుండా ప్రభుత్వం అందజేస్తుందని, గౌరవ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసి రైతులకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కందుల నాగేశ్వరరావు, జనసేన గ్రామ పార్టీ అధ్యక్షుడు తోట మాధవరావు, రైతు నియకులు బట్టా సాంబశివరావు, సుబ్బారావు, బండారు మాధవరావు రైతు సోదరులు, వ్యవసాయ శాఖ అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# గోవాడలో టిడిపి సీనియర్ నేత తోలు లక్ష్మీనారాయణ అనారోగ్యంతో మృతి

గాయత్రి న్యూస్



అమృతలూరు మండల పరిధిలోని గోవాడ గ్రామానికి చెందిన తోలు లక్ష్మీ నారాయణ (65) అనారోగ్యంతో సోమవారం రాత్రి మరణించారు. సదరు విషయం తెలిసిన వెంటనే కృష్ణ,గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ, ఆలపాటి రాజేంద్రప్రసాద్,వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు,మాజీ మంత్రి,నక్కా ఆనందబాబు లు గోవాడ గ్రామం లోని ఆయన నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలదండ వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.తోలు లక్ష్మీ నారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ,ఈ కష్టకాలంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని కోరారు. కార్యక్రమంలో పార్టీ వివిధ శ్రేణుల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**GAYATHRI NEWS Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/26/A3646 .. Cell No - 7386045673 ..... Printed ESHAGNA SERVICE INDIA PRIVATE LIMITED SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.